





# ఆకాంక్ష


T/TG/2024/0523/7229/1544

తెలుగు సంచలన దిన పత్రిక





పబ్లిష్ : తెలంగాణ   మంగళవారం 03 -06-2025   సంపుటి : 01 సంచిక :175

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla






## 2047 నాటికి 3 ట్రిలియన్
# ఎకానమీ లక్ష్యం

### తెలంగాణ అవతరణ దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

- కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యం
- హామీ ఇచ్చిన మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీల భర్తీ
- భూమాతతో ధరణి బాధలను దూరం చేశాం
- సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం పంపిణీ
- వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ

**హైదరాబాద్,జూన్2(ఆకాంక్ష):** తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు వేస్తున్నామని, ప్రపంచంలోనే తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రావతరణ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించుకున్నామని ఉద్ఘాటించారు. ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యఅతిథిగా జపాన్‌లోని కితాక్యూషూ సిటీ

మిగతాది 2 లో...

- తెలంగాణ సర్వతోముఖా-భివృద్ధికి అడుగులు
- పదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
- ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్న వ్యవస్థలు
- ఒక్కో వ్యవస్థను చక్కదిద్దుతూ వస్తున్నాం
- రాష్ట్రాన్ని గాడిన పెట్టడం నల్లేరుపై నడక కాదని తెలుసు.
- దశాబ్దాల పోరాటంతో తెలంగాణ సాధించుకున్నాం

## 5న కాళేశ్వరంవిచారణకు హాజరు కాలేను
### 11న వస్తానని సమాచారమిచ్చిన కెసిఆర్



**హైదరాబాద్,జూన్2(ఆకాంక్ష):** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదురుగా విచారణకు ఈ నెల 5వ తేదీన హాజరు కావడం లేదని స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీన హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. అయితే, విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ను ఆయన కోరినట్లు తెలుస్తుంది. ఇప్పటికే, ఈ విషయాన్ని కాళేశ్వరం కమిషన్ కు సమాచారం అందజేశారు. గులాబీ బాస్ కోరిక ప్రకారం ఈ నెల 11వ తేదీన విచారణకు వచ్చేందుకు కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది. అయితే, మరోవైపు, ఇవాళ తెలంగాణ

మిగతాది 2 లో...

## ఆగస్ట్ 15 నాటికి భూ సమస్యలు పరిష్కారం
### భూభారతి ద్వారా ప్రజల దగ్గరకే అధికారుల రాక
### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



**జనగామ,జూన్2(ఆకాంక్ష):** ధరణి పోర్టల్‌కి భూభారతి పోర్టల్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంతా తేడా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తున్నామన్నారు. సోమవారం పాలకుర్తిలో మంత్రి పొంగులేటి

మిగతాది 2 లో...

## తెలంగాణ అవతరణ దినోత్సవం
### శుభాకాంక్షల తెలిపిన రాష్ట్రపతి,ప్రధాని అమిత్ షా, చంద్రబాబు

**న్యూఢిల్లీ,జూన్2(ఆకాంక్ష):**



రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శు భాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోంది. ఈ రాష్ట్రం శక్తిమంతమైన పర్యావరణ వ్యవస్థ కలిగి ఉంది. తెలంగాణ ప్రజలు పురోగతిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటు న్నానని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ.. రాష్ట్ర అవతరణ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. దేశ పురోగతికి లెక్కలేనంత కృషి చేసేలా తెలంగాణ ప్రసిద్ధి చెందింది. గత దశాబ్ద కాలంలో రాష్ట్ర అభివృద్ధికి ఏన్డీయే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. తెలంగాణ ప్రజల మెరుగైన జీవన సౌలభ్యానికి కేంద్రం కృషి చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. రాష్ట్ర అభివృద్ధిలో కొత్త శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. గొప్ప సంస్కృతి, కష్టపడి పనిచేసే ప్రజలతో తెలంగాణ ప్రకాశిస్తోందని షా అన్నారు. తెలుగు రాష్ట్రాలు వేరైనా.. తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటే. తెలుగువారు ఎక్కడున్నా సమున్నతంగా ఎదగాలన్నదే నా ఆలోచన, ఆకాంక్ష. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్న తెలంగాణ ప్రజలకు ఏపీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎకోటౌన్ మోడల్‌తో ప్రేరణ పొందాం
### మూసీ పునరుజ్జీవనకు అధికా ప్రాధాన్యం
### కిటాక్యూషు నగరాభివృద్ధిని పరిశీలించా
### జపాన్ ప్రతినిధి బృందంతో సిఎం రేవంత్

**హైదరాబాద్,జూన్2(ఆకాంక్ష):** కితాక్యూషు నగరం ఎకోటౌన్ మోడల్‌తో చాలా ప్రేరణ పొందినట్లు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. జపాన్‌లోని కితాక్యూషు సిటీ మేయర్ కజుహిసా, జపాన్ బృందంతో ఐటీసీ కాకతీయలో సీఎం సమావేశమయ్యారు. తెలంగాణ, కితాక్యూషు పరస్పర సహకార ఒప్పందంపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రపంచ భాగస్వామ్యంతో రాష్ట్ర పురోగతిని ముందుకు



మిగతాది 2 లో...

## బీసీ కులగణన దేశానికి ఆదర్శం
### అవతరణోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట,జూన్2(ఆకాంక్ష):** బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. జూన్2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేటలోని క్రికెట్ స్టేడియంలో జాతీయ జెండాను మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్



మిగతాది 2 లో...

# 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం







మేయర్ టేకుచి పాల్గొన్నారు. దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడం లో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. అందుకే తెలంగాణ రైజింగ్–2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. తెలంగాణ రైజింగ్ మనల్ని నడిపించే మంత్రం. 2047నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు,యువకులు, ఉద్యోగులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శు భాకాంక్షలు తెలియజేస్తున్నా... ఈ రోజు రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన శ్రీమతి సోనియా గాంధీగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నా..స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు–చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం అని వివరించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటమే తమ ప్రభుత్వం లక్ష్యమని వ్యాఖ్యానించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. ఆడబిడ్డలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని గుర్తుచేశారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వంలో రైతులకు ఉపయోగపడేలా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ధరణి కొందరికి చుట్టమైతే.. భూభారతి ప్రజలకు రక్షణ చట్టమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. దేశంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలా మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు– మహిళా శక్తి క్యాంటీ–న్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తాము తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు అంతర్జాతీయ మార్కెట్‌లో మహిళా సంఘాలు పోటీ పడేలా హైటెక్ సిటీ– పక్కన శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశామని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాదు, ఆ బస్సులకు వారిని యజమానులుగా మార్చే కార్యక్రమాలను చేపట్టాం. మహిళా సంఘాల ద్వారా 600 బస్సలు కొనుగోలు చేయించి.. ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే ఆలోచన చేశాం. ఇప్పటికే 150 బస్సులను వారికి అందజేసి రాష్ట్ర ఆర్థిక నిర్మాణంలో మహిళలను భాగస్వాములను చేస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్,200యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నాం. నిర్లక్ష్యానికి గురైన యూనివర్శిటీ లకు వీసీలను నియమించాం. తెలంగాణ పబ్లిక్ సర్విస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి పోటీ పరీక్షలు నిర్వహిస్తు న్నాం. విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు– చేసుకున్నాం. సమాచార కమిషనర్లను, లోకాయుక్త, ఐఈ సభ్యులను నియమించుకుని, వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నాం. తెలంగాణ సమాజానికి పునాది మహిళలే. అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశామని తెలిపారు. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు క్యూ ఆర్ కోడ్‌తో కూడిన ప్రత్యేక కార్డులు అందజేయాలని నిర్ణయించాం. వారికి ప్రతీ సంవత్సరం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ వివరాలతో పాటు– పూర్తి వివరాలను ఆ కార్డులో పొందుపరుస్తాం. రాష్ట్రంలో మహిళలు మహాలక్ష్మిలా మారి సగర్వంగా నిలబడాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రానికి రైతే వెన్నెముక. అందుకే రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశాం. కేవలం ఎనిమిది నెలల్లో 25లక్షల, 35వేల,964 మంది రైతులకు రూ.20,617 కోట్లు– రుణమాఫీ చేసి అన్నదాతల రుణం తీర్చుకున్నాం. రూ.15,333 కోట్లతో రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టు–బడి సాయాన్ని ఎకరాకు రూ.12వేలకు పెంచాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంతో భూమి లేని వ్యవసాయ కూలీల కుటు–ంబానికి ఏడాదికి రూ.12వేలు అందిస్తున్నాం. వరి ధాన్యానికి మద్ధతు ధరతో పాటు–సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. దీనివల్ల రైతులకు అదనపు ఆదాయం లభించడమే కాకుండా రాష్ట్రంలో సన్నధాన్యం దిగుబడి భారీగా పెరిగింది. దీంతో 275 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచింది. పెరిగిన ధాన్యం ఉత్పత్తికి తగినట్టుగా రాష్ట్రవ్యాప్తంగా 8వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు– చేశాం. రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులు దళారుల బారిన పడకుండా చూస్తున్నాం. భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూ భారతి–2025 చట్టాన్ని తీసుకువచ్చాం. భూహక్కుల రికార్డులు పక్కాగా నిర్వహించి, భూ యజమానులకు భరోసా కల్పిస్తున్నాం. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నాం అన్నారు. యువతే మన భవిష్యత్తు... అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన16 నెలల్లోనే 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలను అందించాం. డీఎస్సీ ప్రకటించి 10వేల మందికి పైగా ఉపాధ్యాయులను నియమించాం. అంతర్జాతీయ పెట్టు–బడులు రావడంతో ప్రైవేట్ రంగంలో లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. వైద్యరంగంలో, పోలీస్, నీటిపారుదల, సింగరేణి కాలరీస్, ఇలా వివిధ రంగాల్లో ఖాళీలను భర్తీ చేస్తూ నిరుద్యోగులకు భరోసా కల్పిస్తున్నాం. సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు– చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాల్లో ప్రక్షాళనకు విప్లవాత్మక చర్యలు తీసుకున్నాం. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని మేం విశ్వసించాం. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రమాణాలు పెంచేందుకు విద్యా కమిషన్‌ను నియమించాం. మెరుగైన విద్య వ్యవస్థ ఏర్పాటుకు సమగ్ర విధానాన్ని రూపొందించాలని కమిషన్‌ను ఆదేశించాం. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రీ స్కూల్ విధానం తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నాం. ప్రభుత్వ గురుకులాలు, హాస్టల్స్‌లో మెస్ చార్జీల సమస్యను పరిష్కరించాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా డైట్ చార్జీలను 40శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో చదువుకునేలా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. తొలి దశలో రూ.11,600 కోట్లతో 58 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టాం అని వివరించారు. రాష్ట్రంలోని ఆస్పత్రుల్లో మౌళిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటు–న్నాం. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఉస్మానియా ఆస్పత్రికి పూర్వ వైభవం తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ఇందుకోసం 30 ఎకరాల్లో రూ.2,700 కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి భవనాలను నిర్మిస్తున్నాం. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నాం. రిజర్వేషన్లు పెంచి బలహీన వర్గాల వారికి అండగా నిలవాలన్నదే ప్రజా ప్రభుత్వ విధానం. బీసీలకు స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు తీసుకున్నాం. కులగణన ద్వారా దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలిపాం. శాస్త్రీయంగా కులగణన నిర్వహించింది. బీసీల లెక్క 50.36 శాతంగా తేల్చాం. దానికి అనుగుణంగా బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచే నిర్ణయం తీసుకున్నాం. శాసనసభ, శాసన మండలిలో బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించు కున్నాం. తెలంగాణ బాటలోనే కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేపట్టేందుకు సిద్ధమైంది. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై మా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టు–కుంది. ఎస్సీ ఉప కులాను మూడు గ్రూపులుగా విభజించి చట్టబద్ధత కల్పించాం. ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 4 వ తేదీని తెలంగాణ సోషల్ జస్టిస్ డేగా జరపాలని నిర్ణయించాం అని అన్నారు. సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేసి పేదలకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఇండ్లు లేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఈ పథకం ద్వారా నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తున్నాం. రూ.22,500 కోట్లతో 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. నిజమైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తున్నాం. ఎంపిక చేసిన కొంతమందికి తొలి దశలో లక్ష రూపాయలు చెల్లించాం. మే 20 నాటికి 5,364 ఇందిరమ్మ లబ్ధిదారులకు రూ.53కోట్ల 64లక్షలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశాం. పేదల ఆకలి తీర్చడమే కాదు, వారు ఆత్మగౌరవంతో జీవించేలా సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించాం. సంక్షేమ పథకాల చరిత్రలో సన్నబియ్యం ఒక ట్రెండ్ సెట్టర్. తెలంగాణలో మూడు కోట్ల మంది సన్నబియ్యం పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఇది విప్లవాత్మక మార్పు. ఖమ్మం జిల్లా సారపాకలో స్వయంగా నేను సన్నబియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేశా. ఆ రోజు వారి కళ్లలో చూసిన ఆనందం నా గుండెల్లో ఎప్పటికీ నిలిపోతుంది. పెట్టు–బడులకు గమ్యస్థానంగా తెలంగాణను తీర్చిదిద్దే లక్షయంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. దావోస్, సింగపూర్, జపాన్ లాంటి దేశాల్లో పర్యటించి ఇప్పటి వరకు రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం. ఐటీ దిగ్గజాలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, హెచ్.సీ.ఎల్, కాగ్నిజెంట్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు హైదరాబాద్‌లో తమ సంస్థలను విస్తరిస్తున్నాయి. తెలంగాణ రైజింగ్‌లో ఇదొక తొలి మెట్టు అని వివరించారు. ప్రపంచ దేశాల నగరాలకు ధీటుగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందకు ప్రణాళికలు రూపొంది స్తున్నట్లు వెల్లడించారు. మూసీ నదికి పూర్వ వైభవం తెచ్చేందుకు మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టును చేపడుతున్నాం. బాపూఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో గాంధీ సరోవర్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయించాం. అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీని నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. ఏఐ సిటీ–, స్పోర్ట్స్ సిటీ, ఫార్మా సిటీలతో పాటు లైఫ్ సైన్సెస్, హెల్త్ సిటీలను ఏర్పాటు– చేస్తాం. ఇందుకోసం ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు– చేశాం. రాష్ట్రంలో మౌళిక సదుపాయాల్లో భాగంగా విమానాశ్రయాల సంఖ్యను పెంచుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే వరంగల్ మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణకు అన్ని అనుమతులు సాధించాం. హైదరాబాద్ నగర అభివృద్ధి లక్ష్యంగా దాదాపు రూ. 18వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాం.రీజనల్ రింగ్ రోడ్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లు నిర్మించ బోతున్నామని అన్నారు. రీజనల్ రైల్‌తో పాటు మెట్రో రైల్ విస్తరణ చేపడుతున్నాం. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూ.24వేల కోట్లతో మెట్రో రైలు రెండో దశ విస్తరణ ప్రాజెక్టును చేపడుతున్నాం అని సిఎం వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖను మరింత పటిష్టపరిచాం. డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపేందుకు చర్యలు తీసుకున్నాం. ఇండియా జస్టిస్ రిపోర్ట్–2025 ప్రకారం దేశంలోనే తెలంగాణ పోలీస్ నెంబర్‌వన్‌గా నిలిచింది. హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి దుబాయ్‌లో అంతర్జాతీయ అవార్డు లభించింది. ఇది మనకు ఎంతో గర్వకారణం. దేశ రక్షణ, సమగ్రత విషయంలో రాజకీయాలకు అతీతంగా మద్దతుగా నిలుస్తున్నాం. పహల్గామ్ దాడుల ఘటనలో మన సైన్యానికి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటించడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాం. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ వేదికగా మార్చాం. ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి దాదాపు 450 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అందించిన అలీన విధాన స్ఫూర్తితో ప్రపంచం ఎదుర్కొంటు–న్న అనేక సమస్యలపై సమ్మిట్‌లో చర్చించాం. భారత్ సమ్మిట్ వేదికగా తెలంగాణ రైజింగ్‌ను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లాం. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రపంచ సుందరి పోటీ–లకు ఆతిథ్యం కల్పించాం. తెలంగాణ జరూర్ ఆనా అంటూ వందకు పైగా దేశాల నుంచి 72వ మిస్ వరల్డ్ పోటీ–ల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చారు. వారంతా తెలంగాణ చారిత్రక కట్టడాలను, టూరిస్ట్ ప్రదేశాలను సందర్శించి తెలంగాణ చారిత్రక వైభవాన్ని ప్రపంచ నలుదిశలా చాటారు. 2047 నాటికి భారతదేశం వందేళ్ల స్వాతంత్య్ర వేడుకలకు సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, నగరపోలీస్ కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణన దేశానికి ఆదర్శం



మనుచౌదరి ఆవిష్కరించారు. సిద్దిపేట పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీ–శ్వరులను చేయడానికి చాలా కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రైతులకు పెట్టుబడి సాయం పెంచామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ– ఏర్పాటు– చేస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక మున్సిపాలిటీ– అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్‌పై నిఘా ఏర్పాటు– చేసి, నిర్మూలించామని చెప్పారు. ప్రజాపాలనే పరమావధిగా, జిల్లాను మరింతగా అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుంటు–న్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## 5న కాళేశ్వరంవిచారణకు హాజరు కాలేను

భవన్ లో మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేపట్టిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కూడా వాయిదా వేశారు. ఈ నెల 9వ తేదీన కమిషన్ ముందు హాజరు కానున్నారు.. అలాగే, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కూడా కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ ముందు విచారణకు వెళ్లనున్నారు. ఇక, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణ కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. కాగా, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు సీఎంగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీసులను ఇప్పటికే అందజేసింది.ఈనెల 5వ తేదీన విచారణకు రావాలని కాళేశ్వరం కమిషన్ ఆయనకు నోటీసులు ఇచ్చింది. ఈ విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ ఛైర్మన్‌ను కేసీఆర్ కోరినట్లు–సమాచారం. కాళేశ్వరం కమిషన్ ముందుద హాజరుకావడంపై ఆయన సుదీర్ఘ ఆలోచనలు చేస్తున్నట్లు–తెలుస్తోంది.హరీష్‌రావు హాజరు తర్వాత పరిణామాలను బేరీజు వేసుకుని ఈనెల 11న విచారణకు వెళ్లాలా, వద్దా? అనే విషయంపై కేసీఆర్ నిర్ణయం తీసుకోనున్నారు.

## ఆగస్ట్ 15 నాటికి భూ సమస్యలు పరిష్కారం

మీడియాతో మాట్లాడుతూ.. . జూన్ 3 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి ద్వారా అధికారులు ప్రజల దగ్గరకే వస్తారని చెప్పారు. జూన్ 3 నుంచి 20 తేదీ వరకు రెవెన్యూ వ్యవస్థే మీ గ్రామానికే వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఆగస్టు 15 నాటి భూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అన్ని మండలాల్లో –ట్రైనింగ్ ఇచ్చిన సర్వేయార్లతో సర్వే జరుగుతుందని తెలిపారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లు ప్రభుత్వం విడుదల చేస్తోందన్నారు. ఇళ్లు రాలేదని ఎవరు ఆందోళన, నిరుత్సాహపడవద్దని.. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ స్కీమ్ నిరంతరంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. నిరుపేదైన ప్రతి ఒకరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. రాబోయే రోజుల్లో కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని చెప్పారు. రాజీవ్ యువ వికాసం పథకానికి ఎవరూ ఊహించని విధంగా అప్లికేషన్లు వచ్చాయన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో అక్రమాలు జరగొద్దని.. ఒక్క అనర్హుడికి కూడా లబ్ధి జరగొద్దనే ఉద్దేశంతోనే స్కీమ్ ఇంప్లిమెంట్‌కు కొంత ఆలస్యం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగ సంఘాలతో రెండు మూడు పర్యాయాలు ఇంతకుముందే చర్చించామని తెలిపారు. జూన్ 5న జరగబోయే కేబినెట్ భేటీలో ఉద్యోగుల సమస్యలపైన చర్చిస్తామని తెలిపారు. ఉద్యోగులను మా ప్రభుత్వం గౌరవిస్తుందని.. అదే విధంగా ఉద్యోగులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.



# పి జి ఆర్ ఎస్ కు 275 అర్జీలు




**చిత్తూరు, ఆకాంక్ష జూన్ 02** పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డి ఆర్ ఓ మోహన్ కుమార్, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ లు అనుపమ, విజయలక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని,ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు.

**మొత్తం: 275 అర్జీలు - ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు :**

రెవిన్యూ శాఖకు సంబంధించి 219, పోలీస్ 14, పంచాయతీ రాజ్ 1, డి ఆర్ డి ఏ 22, ఏ పి ఎస్ పి డి సి ఎల్ 4, డిస్టిక్ రిజిస్టర్ 1, డీ ఎస్ ఓ 8, అనిమల్ హస్బెండ్రీ 1, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 1, డి ఎమ్ అండ్ హ్ ఓ 1, రూరల్ వాటర్ సప్లై 3, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, డి ఆర్ ఓ, ఆర్ డి ఓ, డిప్యూటీ కలెక్టర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఐటిఐలు మరియు ప్రైవేట్ ఐటిఐలో ప్రవేశము కొరకు అభ్యర్థుల సర్టిఫికెట్ ల పరిశీలన



| Date | | Morning Time: 9.00 to 1.00 PM | Afternoon Time: 2.00 to 5.00 PM |
|---|---|---|---|
| 04.06.2025 | GPA | 10 to 6.8 | 6.7 to 5.3 |
| | Merit | 1 to 95 | 96 to 200 |
| 05.06.2025 | GPA | 5.2 to 2.2 | GENERAL POOL |
| | Merit | 201 to 314 | |

**చిత్తూరు, ఆకాంక్ష జూన్ 2:** చిత్తూరు జిల్లాలోని ఏడు ప్రభుత్వ ఐటిఐలు మరియు తొమ్మిది ప్రైవేట్ ఐటిఐలో ప్రవేశము కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సర్టిఫికెట్ ల పరిశీలన జూన్ 4, 5 తేదీలలో జరుగుతుందని అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్ లతో హాజరు కావాలని జిల్లా కన్వీనర్ మరియు ప్రిన్సిపాల్ ప్రభుత్వ ఐటిఐ చిత్తూరు వారు యం. రవీంద్ర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ప్రవేశాల కొరకు జూన్ 4 న ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం 1 గంటల వరకు పదవ తరగతి నందు 6.8-10 జిపిఏ, మెరిట్ 1 నుంచి 95 వరకు గల వారు, మద్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు పదవ తరగతి నందు 5.3-6.7 జిపిఏ, 96-200 మెరిట్ గల వారు హాజరుకావాలన్నారు. జూన్ 5 న ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం 1 గంటల వరకు పదవ తరగతి నందు 5.2-2.2 జిపిఏ, మెరిట్ 201 నుంచి 314 వరకు గల వారు, మద్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు పదవ తరగతి నందు 5.3-6.7 జిపిఏ, 96-200 మెరిట్ గల వారు అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఐటిఐ చిత్తూరు నందు హాజరుకావాలని, వివరముల కొరకు 7799933370, 9885049760, 9493629036 ఈ నెంబర్లను సంప్రదించవలెనని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఫోన్ కాల్ ద్వారా తెలియజేయబడుతుందని తెలిపారు.

# పర్యావరణం పై ప్లాస్టిక్ కాలుష్య ప్రభావాన్ని తగ్గించాలి - జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**కర్నూలు, ఆకాంక్ష జూన్ 02:-** పర్యావరణం పై ప్లాస్టిక్ కాలుష్య ప్రభావాన్ని తగ్గించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ కాలుష్య నివారణ కు సంబంధించిన వాల్ పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా ప్రజలలో అవగాహన కల్పించడంతో పాటు సమాజంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించే దిశగా అడుగులు వేయాలన్నారు. పర్యావరణానికి హాని చేకూర్చే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను ప్రభుత్వం నిషేధించడం జరిగిందన్నారు.. ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రతి సంవత్సరం కొత్త థీమ్‌తో జరుపుకుంటారని, ఈసారి ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2025 థీమ్ "ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అన్నారు..ఇందుకనుగుణంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను వాడకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ కిషోర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఇకనైనా డ్రంక్ అండ్ డ్రైవింగ్ ను నియంత్రించండి! లోక్ సత్తా భాను ప్రసాద్

**చిలకలూరిపేట, ఆకాంక్ష:** ఇటీవల నేషనల్ హైవే పై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన హెూంగార్డు శ్రీనివాసరావును మరియు వారి కుమారుడిని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర నాయకులు మాదాసు భాను ప్రసాద్ పరామర్శించారు. నేషనల్ హైవే పై మద్యం తాగి డ్రైవింగ్ చేస్తూ, వెనక నుండి అతి వేగంగా వచ్చి గుద్దటం ద్వారా ప్రమాదం జరిగినట్టుగా శ్రీనివాసరావు చెప్పారని అన్నారు. ఈ సందర్భంగా భాను ప్రసాద్ మాట్లాడుతూ కొన్ని మాసాల క్రిందట కోటప్పకొండ రోడ్లో విధులు నిర్వహించి వస్తున్న ఒక కానిస్టేబుల్ కూడా రోడ్డు ప్రమాదం కారణంగా మృతి చెందడం జరిగిందని అన్నారు. చిలకలూరిపేట పట్టణ పరిసర ప్రాంతాల్లో ప్రతిరోజు ఎక్కడో ఒక చోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని ఇప్పటికైనా అధికారులు డ్రంక్ అండ్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ ను నియంత్రించాలని కోరారు.

# ప్రజా విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించండి



**నంద్యాల, ఆకాంక్ష జూన్ 02:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజాకుమారి మాట్లాడుతూ ప్రజలనుండి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి సమస్యకు ఖచ్చితమైన పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రీఓపెన్ అయిన దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించడంతో పాటు విఐపి దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సీఎం కార్యాలయ ఫిర్యాదులను కూడ పరిష్కరించడంతో పాటు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పెండింగ్లో ఉన్న సర్వే ప్రక్రియను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రధానంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఈ నెల 5వ తేదీ నుండి ప్లాస్టిక్ రహిత వినియోగాన్ని ప్రారంభించాలని సూచించారు. అటవీశాఖ సహకారంతో జిల్లా వ్యాప్తంగా విరివిగా మొక్కలు నాటడంతో పాటు ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమాలను విస్తృతం చేసి జిల్లాలో పచ్చదనం పెంపుదలకు కృషి చేయాలన్నారు. పీఎం సూర్య ఘర్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ అధిక సంఖ్యలో నమోదయ్యేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. పోర్టల్ లో వచ్చిన దరఖాస్తుల్లో 400 దరఖాస్తులకు అనుమతులు మంజూరు అయ్యాయని సంబంధిత దరఖాస్తు దారులకు రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఎల్డీఎంను కలెక్టర్ ఆదేశించారు. జనాభా నిర్వహణలో భాగంగా యువత, చంటి పిల్లల గణనీయ పెంపుదలకు ప్రభుత్వం సూచించిన తొమ్మిది ప్రశ్నలన్నిటిని క్యూఆర్ కోడ్ ద్వారా అభిప్రాయ సేకరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

### పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు

బేతంచర్ల మండలం సీతారామపురం గ్రామానికి జి.వెంకటేశ్వర్లు తనకు సర్వే నెం.649/ఎలో మూడు ఎకరాల పొలం ఉందని సదరు పొలాన్ని ఆన్లైన్ లో నమోదు చేయించగలరని కలెక్టర్ కు అర్జీ సమర్పించుకున్నారు. గోస్పాడు మండలం జిల్లెల గ్రామానికి చెందిన బి.రాజేష్ కుమార్ తనకు గ్రామంలో 1.51 సెంట్ల భూమి ఉందని రీసర్వే చేసిన సమయంలో సదరు భూమిని 1.19 సెంట్లగా చూపడం జరిగిందని, మిగతా భూమిని కూడా రీసర్వే చేయించిన ఆన్లైన్ లో నమోదు చేయించగలరని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. నంద్యాల జిల్లా సాయిబాబా నగర్ కు చెందిన పి.లక్ష్మీదేవి తన భర్త ఆర్మీలో పనిచేసినందుకు గాను బనగానపల్లెలో సర్వే నెం.157/1లో 3 ఎకరాల భూమి భూమి ఇవ్వడం జరిగిందన్నారు. సదరు భూమిని కొంత మంది అక్రమంగా తమ పేరు మీద వ్రాయించుకున్నారని తమ పొలాన్ని తమకు ఇప్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 220 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యల నీటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# జిల్లాలో 6 లక్షల మంది యోగాంధ్ర కార్యక్రమానికి నమోదు



**నంద్యాల, ఆకాంక్ష జూన్, 02 :** జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమానికి 6 లక్షల మంది యోగాంధ్ర యాప్ లో నమోదయ్యారని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం యోగాంధ్ర-2025పై జిల్లా, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమానికి 6 లక్షల మంది యోగాంధ్ర యాప్ లో నమోదు అవ్వడం జరిగిందన్నారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం 8 లక్షలుగా నిర్ణయించిన నేపథ్యంలో ఇంటర్మీడియట్, మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ విద్యార్థులను యోగాంధ్ర యాప్ లో నమోదు చేయాలన్నారు. ఇప్పటి వరకే జిల్లా స్థాయి, మండల స్థాయి ట్రైనర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణ పొందిన ట్రైనర్లకు ఒక్కొకరికి 50 మందిని కేటాయించడం జరుగుతుందని వారికి మూడు రోజుల్లో మూడు విడతలుగా శిక్షణ పూర్తి చేయాలని నోడల్ ఆఫీసర్ ను కలెక్టర్ ఆదేశించారు. గ్రామ స్థాయిలో ఇప్పటి వరకే గెలుపొందిన వారిని మండల స్థాయికి పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత నెల 31వ తేదీన శ్రీశైలం మహాక్షేత్రంలో 1500 మందితో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా మహానందిలో 7వ తేదిన నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి జిల్లా అధికారులు, సిబ్బంది హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 8వ తేదీన 75 సం.లు పైబడిన వారిని కూడా యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా జూన్ 16వ తేదీన జిల్లాలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# సంక్షేమ పథకాల నగదు బదిలీకి ఎన్పిసిఐ లింకేజ్ తప్పనిసరి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల,ఆకాంక్ష జూన్, 02 :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాల నగదు బదిలీ కోసం పోస్టల్ బ్యాంకు ఖాతాలకు ఎన్పిసిఐ లింకేజ్ తప్పనిసరి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం ఎన్పిసిఐ లింకేజ్ పోస్టల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ సంక్షేమ పథకాల నగదు బదిలీ కోసం ఆధార్ కు బ్యాంక్ అకౌంట్ ను అనుసంధానం, ఎన్పిసిఐ లింకేజ్ తప్పనిసరి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ పథకాల నగదు నేరుగా బ్యాంక్ ఖాతాకు జమ చేయుటకు ఎన్పిసిఐ మ్యాపర్ లో ఆధార్ కు బ్యాంక్ అకౌంట్ మ్యాపింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. అయితే మన రాష్ట్రంలో సుమారు 51 లక్షల మందికి వారి బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ సీడింగ్ లేని కారణంగా గత సంవత్సరంలోనే %+టాబో% డిపార్ట్మెంట్, పోస్టల్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కొంత పురోగతి సాధించడం జరిగిందన్నారు. ఇంకా లబ్ధిదారుల్లో చాలా మందికి ఆధార్ అనుసంధానం కావాల్సి ఉందన్నారు. ఈ నేపథ్యంలో పోస్టల్ డిపార్ట్మెంట్ ను సచివాలయ సిబ్బంది, అధికారుల సమన్వయంతో జూన్ 5వ తేదీలోగా అందరికీ ఆధార్ సీడింగ్ తో పాటు ఎన్పిసిఐ లింకేజ్ చేస్తూ ఖాతాలను ఓపెన్ చేయడం ద్వారా సంక్షేమ పథక ఫలితాలు ఇబ్బందులేకుండా అందే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ ఆధార్ సీడింగ్ జరిగిన ఐపిపిబి ఖాతాలో జమ కాబడిన పథకాల నగదును ఏ పోస్ట్ ఆఫీస్ లో అయినా తీసుకునే సదుపాయంతో పాటు ఫోన్ పే, గూగుల్ పే వంటి యాప్ లకు లింక్ చేసుకుని ఆన్లైన్ ట్రాన్సాక్షన్స్ సౌకర్యం కలదని తెలిపారు. అందుకు ఆధార్ సీడింగ్ (ఎన్పిసిఐ మ్యాపింగ్) కానీ వారు వెంటనే తమ దగ్గరలోని పోస్టు ఆఫీసు ను సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలకు సిద్ధంగా ఐపిపిబి అకౌంట్ కు ఆధార్ సీడింగ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# జూన్ 1వ తేది నుండి 30వ తేది వరకు మాలేరియా మాసోత్సావాలను విజయవంతం చేయండి





**నంద్యాల, ఆకాంక్ష జూన్, 02 :** మలేరియాను నిర్మూలన కోసం జూన్ 1వ తేది నుంచి 30వ తేది వరకు నిర్వహించే మాలేరియా నివారణ మాసోత్సావాలు విజయవంతం చేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం మాలేరియా నివారణ మాసోత్సావాలు, జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, డిఎంహెచ్ఓ వెంకటరమణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మలేరియా నివారించడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1వ తేది నుండి 30వ తేది వరకు మలేరియా నివారణ మాసోత్సావాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా పంచాయితీ రాజ్, మున్సిపల్ సిబ్బంది, పబ్లిక్ హెల్త్, ఆర్డబ్ల్యుఎస్, వైద్యాధికారులు అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రహదారి గుంతల్లో, పాత టైర్లలో, నిరుపయోగంగా ఉన్న కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. మలేరియా ప్లాస్మోడియం పరాణజీవి మంచి నీటిలో పుట్టే అవకాశం ఉన్నందున ఎక్కడా మంచి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక టీ కప్ నీటిలో కూడా మలేరియా జీవి పుట్టే అవకాశం ఉందని అందుకు ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. వెక్టార్ హైజీన్ యాప్ లో ఎఎన్ఎంలు అపరిశుభ్రంగా ఉన్న ఫోటోలు అప్లోడ్ చేయడం జరుగుతుందని వాటిని ఎప్పటికప్పుడు సంబంధిత సిబ్బంది పరిష్కరించేలా చూడాలన్నారు. ఎంఎల్హెచ్పి సిబ్బంది నిర్వహిస్తున్న హెచ్2ఎస్ నీటి పరీక్షలను ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీ సెక్రటరీ సమన్వయం చేసుకుంటూ అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మలేరియాను పూర్తి స్థాయిలో నివారించడానికి గాను అన్ని పిహెచ్సి కేంద్రాల్లో ర్యాపిడ్ కిట్లు కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. క్షయ నిర్మూలనకు సంబంధించి రాష్ట్రంలో 2030 నాటికి క్షయ నిర్మూలన లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల మందికి టిబి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అందులో వెయ్యి మందికి నిర్ధారణ కాగా వారికి అవసరమైన వైద్య సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి టి. బి. ముక్త్ అభియాన్ కార్యక్రమం ద్వారా టీబీ కేసులను గుర్తించి, చికిత్స అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం జాతీయ క్షయ, మలేరియా నిర్మూలనకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

## యోగాంధ్ర కార్యక్రమం లోసుమారు గా
# 2,300 మంది దాకా భాగస్వామ్యం




**చిత్తూరు జిల్లా / పెనుమూరు, ఆకాంక్ష , జూన్ 02:** యోగాను రోజువారీ దినచర్యలో ఒక భాగంగా చేసుకోవడంద్వారా అనారోగ్య సమస్యలు రావని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. సోమవారం జి డి నెల్లూరు నియోజకవర్గం పెనుమూరు మండలం పులిగుండు వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమము లో భాగంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం నకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదన్నారు. పర్యాటక ప్రాంతాలలో యోగ పై అవగాహన కల్పించేందుకు ఇదివరకే పర్యాటక కేంద్రమైన కాణిపాకం దేవస్థానం ను సమన్వయం చేసుకొని యోగాంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించామన్నారు. పులిగుండు నందు నేడు నిర్వహిస్తున్న కార్యక్రమంలో 2,300 మంది దాకా భాగస్వాములై విజయవంతం చేయడం జరిగిందన్నారు నిర్వహిస్తున్నమని తెలిపారు. ఇప్పటి వరకు సుమారుగా రెండు లక్షల యాభై వేల మంది యోగాంధ్రా-2025 లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. ప్రతిరోజు ఒక అరగంట వారి వారి రోజువారి ప్రణాళికలో యోగాను చేస్తే మానసిక ఒత్తిడి తగ్గుతుందని, తద్వారా చేసే పనిలో ఆటంకాలు లేకుండా చేసుకోవచ్చునని తెలిపారు. జూన్ 21వ తేదీ వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలో ఇప్పటి వరకు 5 వేల మంది యోగా శిక్షకులు ఉన్నారని, సమయం దొరికినప్పుడు ప్రతి ఒక్కరూ యోగ చేయాలని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...బి ప్రతి ఒక్కరూ యోగ యొక్క ప్రాధాన్యత తెలుసుకునేందుకు ప్రభుత్వం వారు నెల రోజులు (మే 21 నుండి జూన్ 21 వరకు) గ్రామ, మండల, జిల్లా రాష్ట్రస్థాయిలో యోగ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, సోమవారం పులిగుండు నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల లోపు ఎండలో ఉండడం ద్వారా డి విటమిన్ అందుతుందని, కూరగాయలు వంటి ఆహారం తీసుకోవడం, స్వచ్ఛమైన గాలి పీల్చడం వంటి అలవాట్లతో యోగాని కూడా చేర్చుకుంటే మరింత ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా యోగా గురువులు యోగ విశిష్టతను వివరిస్తూ చెప్పిన ఆసనాలను ఆసక్తిగా వింటూ అధికారులు యువత మహిళలు ఆసనాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి గౌరీ, డి ఆర్ డి ఏ పి డి తులసి, డివస్డిఓ బాలాజీ, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు, మహిళలు, ఎస్.వి.సెట్ మెడికల్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు



# అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి

**చిత్తూరు, ఆకాంక్ష, జూన్ 02:** జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పనలు చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎ. సూర్య కుమారి పేర్కొన్నారు. సోమవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో స్త్రీ శిశు సంక్షేమం పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలసి రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సెక్రటరీ మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలలో త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యం, మరుగు దొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. నీటి అవసరాల కొరకు పైప్ లైన్ లు, బోర్ వెల్స్, సింటెక్స్ ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు అప్రోచ్ రోడ్ చేయాలన్నారు. బాల్య వివాహాలు కట్టడి చేయాలన్నారు. చిత్తూరు జిల్లా తమిళనాడు, కర్ణాటక రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడం తో సరిహద్దు రాష్ట్రాల అధికారులతో సమన్వయం చేసుకుని బాల్య వివాహాలు కట్టడి చేయాలన్నారు. కిషోర వికాసం ద్వారా కౌమార దశలో గర్భం దాల్చడం పై వచ్చే ఆరోగ్య, ఆర్థిక సమస్యలను కిషోర బాల బాలికలకు వివరించాలన్నారు. సెర్ప్, డి ఆర్ డి ఏ, డి పి ఓ, డి ఎం అండ్ హెచ్ ఓ లు సమన్వయం తో అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మేనరికం వివాహాల వలన కలిగే నష్టాల పై అవగాహన కల్పించాలన్నారు. సూపర్ వైజర్ లు క్రమంగా అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించాలన్నారు. తక్కువ బరువు ఉన్న అంగన్వాడి పిల్లల కు పోషకాహారం అందించాలన్నారు. అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ హాజరు వంద శాతం ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల వివరాలను మండలాల వారీగా పంపాలన్నారు. అంగన్వాడీ పిల్లల ఎత్తు బరువులను కచ్చితత్వం తో కొలవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆకస్మిక తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడి పిల్లల తక్కువ బరువుకు గల కారణాలను ప్రత్యేక అధికారులు పరిశీలించాలన్నారు. పిల్లల్లో అభ్యసన సామర్థ్యం పెంపుకు చర్యలు



చేపట్టాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న సిబ్బంది ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. అవసరమైన కేంద్రాలలో త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యం పనులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సిడిపిఓ లు, సూపరింటెండెంట్ల పని తీరును తనిఖీ చేయడం జరుగుతున్నారు. జిల్లాలో పురుషులతో పోలిస్తే స్త్రీ జనాభా తక్కువ ఉందని, లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బాల్య వివాహాలు అరికట్టడానికి, కౌమార బాలికలు గర్భం దాల్చకుండా బేటి బచావో, బేటి పడావో ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో కౌమార గర్భాలు నమోదు కావడం జరిగిందని, దీనిని అరికట్టడానికి సి డి పి ఓ లు, ఏ ఎన్ ఎం లు ఆశా వర్కర్లు పని చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశానికి ఐ సి డి ఎస్ పి డి వెంకటేశ్వరీ, డి ఎం అండ్ హెచ్ ఓ డా.సుధా రాణి, సాంఘీక సంక్షేమ శాఖ డి డి చెన్నయ్య, పి ఆర్ ఎస్ ఈ చంద్ర శేఖర్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ విజయ్ కుమార్, మహిళా పోలీస్ ఎస్ ఐ నాగ సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీ దారులు సంతృప్తి పొందేలా సమస్యలను
# పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, ఆకాంక్ష జూన్ 02:** అర్జీ దారులు సంతృప్తి పొందేలా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు..అర్జీదారుని తో మాట్లాడి అర్జీ కి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికపుడు చూడాలని చెప్పినప్పటికీ కూడా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, చూడకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు.. గూడూరు తహసిల్దార్ లాగిన్ లో 5, 6 రోజుల నుండి ఒక అర్జీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ లాగిన్ లో 6 రోజుల నుండి ఒక అర్జీ చూడకుండా ఉన్నాయన్నారు.. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పెండింగ్ లో లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 13 , కర్నూలు ఆర్డీఓ వద్ద 8, పత్తికొండ ఆర్డీఓ వద్ద 8, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, సర్వే ఏడి వద్ద 2, స్కిల్ డెవలప్మెంట్ అధికారి, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ వద్ద ఒక అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు...

### మండల స్పెషల్ ఆఫీసర్లు గ్రామాలలో పర్యటించండి

మండల స్పెషల్ అధికారులు 2 నెలల్లో మండలం లోని అన్ని గ్రామాలను పర్యటించాలని కలెక్టర్ ఆదేశించారు.. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఎఫ్ పి షాపులు, వసతి గృహాలు, ఓ హెచ్ ఆర్ ఎస్ ట్యాంక్ లు శుభ్రత, పారిశుద్ధ్య%శీ%, డ్రైనేజ్ క్లీనింగ్, తదితరాలను పరిశీలించి నిర్దేశించిన ప్రొఫార్మాల్లో తనిఖీ నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ మండల స్పెషల్ అధికారులను ఆదేశించారు... వర్షాకాలం మొదలవుతున్నందున పారిశుధ్యం, నీటి ట్యాంక్ ల క్లీనింగ్, క్లోరినేషన్ ప్రక్రియలు ప్రతి గ్రామంలో జరిగే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.. గ్రామాల్లో సమస్యలు ఏమున్నా తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య మాట్లాడుతూ యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా మాస్టర్ ట్రైనర్ లు మండలాలలో ట్రైనింగ్ ఇచ్చిన వారిని వారి లాగిన్ లో మ్యాపింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# నేడు మచిలీపట్నం రానున్న 'భైరవం' చిత్ర హీరోలు

**మచిలీపట్నం, ఆకాంక్ష:** మసులా బీచ్ ఫెస్టివల్-2025 ప్రమోషన్స్లో భాగంగా ఇటీవల విడుదలై విజయవంతంగా ప్రదర్శితమవుతున్న 'భైరవం' చిత్ర యూనిట్ మంగళవారం మచిలీపట్నం రానుంది. నగరంలో నిర్వహించే 2కే రన్లో భైరవం సినీ హీరోలు నారా రోహిత్, మంచు మనోజ్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్, దర్శకుడు కనకమేడల విజయ్ పాల్గొనున్నారు. ఉదయం 8 గంటలకు కోనేరు సెంటర్ నుంచి లక్ష్మీటాకీస్ సెంటర్ వరకు 2కే రన్ ఉంటుందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.



# పెడనలో పారిశుద్యం పట్ల నిర్లక్ష్యం
## కమిషనర్‌పై మండిపడ్డ మున్సిపల్ ఛైర్పర్సన్ నాగకుమారి



**పెడన, ఆకాంక్ష** పెడన పట్టణంలో పారిశుద్యం పరిస్థితిపై మున్సిపల్ ఛైర్పర్సన్ కటకం నాగకుమారి సోమవారం ఉదయం పర్యటించి మున్సిపల్ కమిషనర్ పనితీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో మురుగునీరు, చెత్త ధూపాలు అధికమవుతున్నాయని చూసిన ఆమె, కమిషనర్ నిర్లక్ష్య ధోరణిని తీవ్రంగా విమర్శించారు. ప్రజల ఆరోగ్యం అనేది అత్యంత ప్రాధాన్యమైన అంశం. కానీ మున్సిపల్ యంత్రాంగం సరిగ్గా పనిచేయకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు," అని ఛైర్పర్సన్ అన్నారు. పారిశుధ్య కార్మికులు కూడా విధులు నిర్వహించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని, వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కమిషనర్‌కు ఇది తగదు అన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ కటకం ప్రసాద్ కూడా తీవ్రంగా స్పందించారు.మున్సిపల్ కమిషనర్ మినమేషాలు లెక్కిస్తూ ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారు. పలుమార్లు విన్నవించినా స్పందన లేదు. ఇది ప్రజాప్రతినిధుల పరువు నాశనం చేసే స్థితికి దారితీస్తోంది," అని ఆయన మండిపడ్డారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ, ఆకాంక్ష:** రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. తమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా మాజీ మంత్రి కె.ఎస్.జవహర్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపి కేశినేని శివనాథ్ ఎస్సీ కమిషన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె.ఎస్.జవహర్ కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జరిగిందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను అమలు చేయటం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రప్రథమంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా సర్వే నిర్వహించి జస్టిస్ పున్నయ్య ను చైర్మన్ గా చేసి ఎస్సీ కమిషన్ ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ సొంతమన్నారు. మాజీ మంత్రి కె.ఎస్.జవహర్ ఎస్సీ కమిషన్ చైర్మన్ గా రాష్ట్ర వ్యాప్తంగా షెడ్యూల్ కులాలకి సంబంధించిన సమస్యలను పరిష్కరించటంలో వారికి అండగా నిలబడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు అశీష్ లాల్, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, జిల్లా తెలుగు రైతు సంఘం అద్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు,గంపల గూడెం తెలుగు యువత అధ్యక్షుడు మాణికొండ రామకృష్ణ(ఎమ్.ఆర్.కె) టిడిపి సీనియర్ నాయకులు తాళ్లూరి రామారావు, టిడిపి నాయకుడు కొత్తపల్లి ఆనంద్ స్వరూప్, లతోపాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్......



**విజయవాడ, ఆకాంక్ష:** స్టార్టప్‌లు, ఆవిష్కరణలకు రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్)తో సరికొత్త ఊపు రానుందని ఈ హబ్‌తో పారిశ్రామిక రంగం రూపురేఖలు సమూలంగా మారనున్నాయని.. ఇందుకు సంబంధించి విజయవాడ స్పోక్ కార్యాలయ పనులను త్వరితగతిన పూర్తిచేసి, ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.సోమవారం టాటా ఇన్నొవేషన్ హబ్ - స్పోక్ కార్యకలాపాల నిర్వహణకు అవసరమైన కార్యాలయం, మౌలిక వసతుల కల్పనకు సంబంధించి ఎనికేపాడులోని ఓ భవనాన్ని కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్‌టీఐహెచ్ కార్యకలాపాలను వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, నాలుగైదు రోజుల్లో నాలుగో అంతస్తులోని ఒక బ్లాకు పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. స్టార్టప్, ఆవిష్కరణల వ్యవస్థలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి అత్యుత్తమ విధానాలను అమలుచేయడంతో పాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా ప్రభుత్వం అమరావతిలో రతన్ టాట్ ఇన్నొవేషన్ హబ్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా ఈ హబ్‌కు అనుసంధానంగా విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంతపూర్‌లో ప్రాంతీయ స్పోక్స్ కేంద్రాలను అభివృద్ధి చేయడం జరుగుతోందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ లక్ష్య సాధనకు, స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనికతను సాకారం చేయడంలో ఇన్నొవేషన్ హబ్ కీలకంగా నిలవనుందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ వెంట విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, తహసీల్దారు బి.సుగుణ, ఆర్ అండ్ బీ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.



# మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతి.



**మచిలీపట్నం,ఆకాంక్ష:** మచిలీపట్నం పోతేపల్లి ఆటోనగర్ లో పనులు నిర్వహిస్తున్న కార్మికులు కర్షకులు ఇటీవల వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుని ఎన్నుకున్నారు. ఆటోనగర్ జువెలరీ పార్క్ లో తమకు మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నామని వర్కర్లు అసోసియేషన్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడానికి నడుం బిగించిన అసోసియేషన్ అధ్యక్షులు, నాగ వెంకట సురేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆటోనగర్లో నివసిస్తున్న కార్మికుల కు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సిబ్బందితో కలిసి ప్రజా సమస్య పరిష్కార వేదిక మీకోసం లో సోమవారం కలెక్టర్ కు అర్జీ రూపంలో వినతి పత్రం అందించారు.త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వసతులు లేక ఆటోనగర్ ప్రజలు అనే ఇబ్బందులు పడుతున్నారని తమ సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. రైల్వే శాఖ వారు డబుల్ లైన్ వేసినందువల్ల వర్షాకాలం ఆటోనగర్లో నీరు పారే పరిస్థితి లేదని చెరువుల తలపిస్తుందని అర్జీలో తమ సమస్యను విన్నవించారు. కలెక్టర్ తమపై దయ ఉంచి వెంటనే తమ సమస్యలకు పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో కొప్పినేని రాఘవులు,జోగేంద్రరావు,సురేష్, జగదీష్,హుసేన్ , చింత రవి తదితరులు పాల్గొన్నారు.

# మీకోసం కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు ప్రథమ ప్రాధాన్యత- జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు



**మచిలీపట్నం,ఆకాంక్ష:** ప్రజల సమస్యలను స్పష్టంగా తెలుసుకొని వాటిని చట్టపరిధిలో విచారించి న్యాయం అందించడానికి కృష్ణా జిల్లా పోలీస్ శాఖ సిద్ధంగా ఉంటుందని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు అన్నారు. మీకోసం కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని, సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు.అంతేకాక సబ్ డివిజన్ పరిధిలో సర్కిల్ పరిధిలో మరియు స్టేషన్ పరిధిలో కూడా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించాలని, వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను పూర్తిగా విని చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు సిబ్బంది సహాయం చేసి ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. సమస్య తీవ్రత ఎలా ఉన్నా చట్ట పరిధిలో పూర్తిస్థాయి విచారణ జరిపి నిర్ణీత గడువు లోపల పరిష్కారం అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని, సమస్యను గూర్చి చింతించకుండా ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేసి పరిష్కారం పొందవచ్చని ఎస్పీ ఫిర్యాదుదారులకు భరోసా కల్పించారు.

# శ్రీకాకుళం నుండి భారీ బైక్ ర్యాలీతో కొడాలి చేరుకున్న మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ అత్తులురి గోపిచంద్.



**ఘంటసాల, ఆకాంక్ష:** కొడాలి మార్కెట్ యార్డ్ లో జరగనున్న ఘంటసాల మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవానికి టీడీపీ నేత తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) మరియు జనసేన పార్టీ నాయకులు కొండవీటి నాని ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీతో శ్రీకాకుళం నుంచి బయలుదేరి గోనేనినేనివారి పాలెంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అత్తులురి గోపిచంద్ తో కలిసి కొడాలి చేరుకున్నారు.తెలుగుదేశం, జనసేన మరియు బీజేపీ పార్టీల ఆధ్వర్యంలో ఈ ర్యాలీలో డప్పు కళాకారులచే విశేష ఉత్సాహంతో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో కదిలారు.ఈ కార్యక్రమంలో అచ్చంపాలెం సర్పంచ్ గాజుల శ్రీనివాసరావు, పాపవినాశనం టీడీపీ నేత కుంపటి చిట్టిబాబు, శ్రీకాకుళం ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, తెలుగురావు పాలెం మాజీ సర్పంచ్ ఆరంబాక రవి, నెహ్రూ, టీడీపీ నాయకులు కటారి తాతయ్యా, గోపు రఘువరజు, జీళ్ళ శ్రీనివాస్, మత్తి శ్రీను, పావులూరి పసి మరియు పాపవినాశనం, గొనేనివారిపాలెం, అచ్చంపాలెం, సూరపనేనివారిపాలెం, వీరమాచినేనివారిపాలెం, శీలంవారిపాలెం గ్రామాల నుంచి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# జూన్ ఒకటవ తేదీ నుండి 30 వ తేదీ వరకు మలేరియా నివారణ మాసోత్సవాల నిర్వహణ




**కర్నూలు, ఆకాంక్ష జూన్ 02:-** మలేరియా నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు . సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో మలేరియా నివారణ మాసోత్సవాల సందర్భంగా మలేరియా పై అవగాహన కు సంబంధించిన వాల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ ఒకటవ తేదీ నుండి 30 వ తేదీ వరకు మలేరియా నివారణ మాసోత్సవాల నిర్వహణ సందర్భంగా మలేరియా తో పాటు దోమల ద్వారా సంక్రమించే ఇతర వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాపించకుండా అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో, పట్టణాల్లో నీటి నిల్వ ఉండే ప్రదేశాల్లో నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిపిఓ, మునిసిపల్ కమిషనర్ లను ఆదేశించారు..వర్షా కాలం మొదలవుతున్నందున పారిశుధ్యం, నీటి ట్యాంక్ ల క్లీనింగ్, క్లోరినేషన్ ప్రక్రియలను చేపట్టాలన్నారు. డోర్ టు డోర్ సర్వే చేస్తున్న సమయంలో ఎక్కడైనా మురుగు కాలువలో నీరు బ్లాక్ అయిన పక్షంలో వెంటనే ఫోటోలను తీసి వెక్టార్ హైజిన్ యాప్ లో అప్లోడ్ చేయాలని, వెంటనే శానిటేషన్ సిబ్బందితో క్లీన్ చేయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపిఓ, మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. 0 నుండి 5 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు, గర్భవతులకు ఎవరికైనా జ్వరం లాంటివి ఉంటే వారిని దగ్గరగా ఉండే ఆరోగ్య కేంద్రాలకు తీసుకొని వెళ్లాలని కలెక్టర్ ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. రోడ్లు మీద గుంతలు ఉన్న చోట నీరు చేరి మలేరియా, డెంగ్యూ వ్యాధులను విస్తరింప చేసే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున అటువంటి చోట నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. పైప్ లైన్లు లీకేజీ ఉన్న ప్రదేశాల్లో ఫ్లష్ వాటర్ లో మలేరియా, డెంగ్యూ వ్యాధులను విస్తరింప చేసే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున పైప్ లైన్ లీకేజీ సమస్యలు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, డిఎంహెచ్ఓ డా. శాంతి కళ, జిల్లా మలేరియా నియంత్రణ అధికారి నూకరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం:జిల్లా కలెక్టర్

**గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో 7 వేల మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం**

ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు వేయించిన యోగా శిక్షకులు.





**గుడివాడ, ఆకాంక్ష:** ప్రతి రోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చేసి పేర్కొన్నారు. యోగాంధ్ర %-%2025 కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియంలో లారీ, ఆటో డ్రైవర్ల అసోసియేషన్, బ్యాంకర్లు, సహకార సంస్థలు, యోగా ఔత్సాహికులు అనే ఇతివృత్తంతో 7 వేల మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు స్థానిక శాసనసభ్యులు వెనిగండ్ల రాము, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, తదితరులు పాల్గొని ప్రజలతో పాటు యోగాసనాలు వేశారు.ప్రజలు మైదానంలో ఆసనాలు వేసేందుకు వీలుగా పచ్చని తివాచీలను ఏర్పాటు చేశారు. స్టేడియం వేదిక నుండి యోగా శిక్షకులు పోతన శాస్త్రి ఆసనాలు వేసే విధానాన్ని చూపుతూ ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం వారి చేత యోగాసనాలు వేయించి యోగ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేసి వారికి అల్పాహారం, రాగి జావా, తాగునీరు అందించారు .కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటికి రాష్ట్ర ప్రజలందరికీ యోగా ప్రాముఖ్యతను తెలియజెప్పి, యోగాను వారి జీవనశైలిలో భాగస్వామ్యం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని, ఆ రోజున విశాఖపట్నం బీచ్ ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మందితో నిర్వహిస్తుందన్నారు. ఆ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి పాల్గొంటారని, అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగ కార్యక్రమంలో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేస్తోందన్నారు.గత సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు నుంచి మచిలీపట్నంలో యోగ సాధన చేయటం ప్రారంభించానని, నేటి వరకు దానిని క్రమం తప్పకుండా కొనసాగిస్తూ శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించుకున్నానన్నారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా తన శరీరంలో ఎన్నో మార్పులు వచ్చాయని, శరీర బరువు అదుపులో ఉండటంతో పాటు నాణ్యమైన నిద్ర, చురుకుదనం, వృత్తిపరంగా నిర్ణయాలు వేగంగా తీసుకోవడం, ఒత్తిడిని జయించడం వంటివి యోగాతోనే సాధ్యమైందని కలెక్టర్ తన వ్యక్తిగత అనుభవాన్ని ఈ సందర్భంగా పంచుకున్నారు. యోగా ద్వారా హెల్త్ కోసం చేసే ఖర్చులు కూడా గణనీయంగా తగ్గుతాయని ఆయన చెబుతూ ప్రజలందరూ యోగాను బరువుగా భావించకుండా 21 రోజులపాటు క్రమం తప్పకుండా సాధనం చేయడం ద్వారా జీవనశైలిలో భాగమైపోతుందన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో శిక్షణ పొందిన యోగా శిక్షకులను ఏర్పాటు చేశామని, ప్రజలు దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అవయవాలు ఉన్నంత వరకు ఆసనాలు వేద్దాం.. ప్రాణం ఉన్నంత వరకు ప్రాణాయామం చేద్దాం.. అని జిల్లా కలెక్టర్ అందరి చేత నినాదం చేయించారు.గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము మాట్లాడుతూ భారతదేశంలో పుట్టిన అత్యంత పురాతనమైన యోగ మన పూర్వీకులు మనకు ఇచ్చిన గొప్ప వరం అని, ప్రతిరోజు కొద్దిపాటి సమయాన్ని కేటాయించి యోగాను మన జీవన శైలిలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ యోగాను ప్రపంచానికి పరిచయం చేసి గొప్ప మేలు చేశారన్నారు. యోగాకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే ఉద్దేశంతో భారత ప్రధానమంత్రి 2014 జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంను ప్రారంభించడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో ప్రతిరోజు జరుగుతున్న యోగా శిక్షణ తరగతులపై విస్తృత ప్రచారం కల్పించాలని స్టేడియం కమిటీ సభ్యులకు ఆయన సూచించారు. తాను కూడా ఇక నుండి వారంలో మూడు రోజులు తప్పనిసరిగా యోగా తరగతులకు హాజరయ్యే విధంగా ప్రణాళిక చేసుకుంటానని, ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చివరిగా, ఇటీవల ఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి నృత్య ప్రదర్శన ఇచ్చిన గుడివాడలోని ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన చిన్నారి గోపుశెట్టి సిరి వేదికపై పలు యోగాసనాలు వేసి ప్రజలను అబ్బురపరిచారు. అనంతరం యోగా శిక్షకులు, చిన్నారిని జిల్లా కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కే ఆర్ ఆర్ సీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవీ ఎన్టీఆర్ స్టేడియం కమిటి వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ ఆర్డిఓ జీ బాలసుబ్రమణ్యం, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, లారీ, ఆటో డ్రైవర్లు, బ్యాంకర్లు, సహకార సంస్థల సిబ్బంది, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు

# సమర్ధులు,కష్టపడి పనిచేసే వారికి కూటమి ప్రభుత్వంలో ప్రాధాన్యత:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**విజయవాడ, ఆకాంక్ష:** ప్రజల కోసం కష్టపడి పని చేసే వారికి, సమర్ధులకు కూటమి ప్రభుత్వంలో ప్రాధాన్యత ఉంటుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా తూర్పుగోదావరి జిల్లా మండపేట జనసేన నాయకులు వేగుళ్ల లీలా కృష్ణ సోమవారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ సమగ్ర జలవనరుల నిర్వహణ మరియు రైతు శిక్షణ కేంద్రంలో నిర్వహించిన లీలా కృష్ణ అభినందన కార్యక్రమంలో మంత్రులు వాసంశెట్టి సుభాష్, నాదెండ్ల మనోహర్ తో కలిసి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా %ూ్రూ×ణజ%0 చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన అనంతరం లీలా కృష్ణను ఆత్మీయ ఆలింగణం చేసుకున్న ఎమ్మెల్యే రాము, పుష్పగుచ్చాలు అందించి శాలువా వేస్తూ అభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ నాకు అత్యంత ఆప్తుడు సోదర సమానుడైన లీల కృష్ణ %ూ్రూ×ణజ%0 చైర్మన్గా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. రాజకీయమంటే ప్రజాసేవ చేయడమని నాకు నేర్పి, రాజకీయంగా నాలో స్ఫూర్తిని నింపిన మంచి వ్యక్తి లీలా కృష్ణతో 30 ఏళ్ల నుండి కలిసి ప్రయాణం చేస్తున్నానని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ప్రజలకు మంచి చేయడం కోసం కష్టపడి పని చేసే లీలా కృష్ణకు చైర్మన్ బాధ్యతలు అప్పగించిన కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలియజేశారు.అభినందన సభలో లీలా కృష్ణ తో ఉన్న అనుబంధాన్ని వివరిస్తూ మాట్లాడిన ఎమ్మెల్యే రాము వ్యాఖ్యలు సభలో నవ్వులు పూయించాయి.ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మండపేట ఎమ్మెల్యే వి. జోగేశ్వరరావు, జనసేన నాయకులు మాజీ విప్ సామినేని ఉదయభాను, తదితర ప్రముఖులు, కూటమి నాయకులు లీలా కృష్ణ అభినందన సభలో పాల్గొన్నారు.



# సరికొత్త ఆవిష్కరణలకు కేంద్రంగా మసులా బీచ్ ఫెస్ట్:మంత్రి కొల్లు రవీంద్ర

- ఈ నెల 6, 7, 8 తేదీల్లో బీచ్ ఫెస్టివల్
- ఒక రోజు ముందుగా 5వ తేదీ నుండి నేషనల్ వాటర్ స్పోర్ట్స్
- బీచ్ ఫెస్టివల్ పోస్టర్ ని ఆవిష్కరించిన మంత్రి కొల్లు రవీంద్ర
- రాష్ట్రంలోనే తొలిసారిగా 3వ జాతీయ కియాకింగ్ పోటీలు
- 24 రాష్ట్రాల నుండి తరలి రానున్న జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు
- గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరును మారుద్దాం
- ప్రముఖ సినీ కళాకారులతో బీచ్ ఫెస్టివల్ నిర్వహణ
- ప్రత్యేక రుచులతో ఏడు జోన్లలో ఫుడ్ స్టాల్స్
- రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలి..




**మచిలీపట్నం, ఆకాంక్ష** 'ఇది మన ఊరు.. మన పండుగ' నినాదంతో ఈ నెల 6, 7, 8వ తేదీల్లో మచిలీపట్నం మంగినపూడి సముద్ర తీరం వద్ద నిర్వహించనున్న మసులా బీచ్ ఫెస్ట్ - 2025ను జయప్రదం చేయాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. సోమవారం స్థానిక జెడ్పీ కన్వెన్షన్ సెంటర్ లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావుతో మసులా బీచ్ ఫెస్ట్ కు సంబంధించిన పోస్టర్ ను మంత్రి రవీంద్ర ఆవిష్కరించారు. బీచ్ ఫెస్టివల్ కు ఒక రోజు ముందుగా 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు నేషనల్ వాటర్ స్పోర్ట్స్ ను నిర్వహించనున్నట్లు తెలిపారు. పర్యాటక శాఖ, క్రీడల ప్రాధికార సంస్థ, కృష్ణాజిల్లా అధికార యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే బీచ్ ఫెస్టివల్ కు సంబంధించి విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మంగినపూడి బీచ్ ను ప్రపంచంలోనే ముఖ్య పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఈ ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నామన్నారు. దక్షిణ భారత దేశంలోనే అతి పెద్ద ఈవెంట్గా మసులా బీచ్ ఫెస్టివల్ ఉంటుందన్నారు. నేషనల్ వాటర్ స్పోర్ట్స్ గా సీ కయాకింగ్, బీచ్ కబడీ నిర్వహించనున్నామని, స్టేట్ స్పోర్ట్స్ గా బీచ్ వాలీబాల్ ను నిర్వహించనున్నట్లు తెలిపారు. 3వ జాతీయ స్థాయి కయాకింగ్ పోటీలను రాష్ట్రంలోనే తొలిసారిగా మచిలీపట్నం మంగినపూడి బీచ్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుమారు 24 రాష్ట్రాల నుండి 2వేల మంది జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు పోటీల్లో పాల్గొనేందుకు రానున్నారని తెలిపారు. వీరికి అవసరమైన భోజన, వసతి సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. వీటితోపాటు ఎమ్యూజ్ మెంట్, ఎంటర్ టైన్మెంట్, అడ్వెంచర్ స్పోర్ట్స్ కూడా నిర్వహిస్తున్నామన్నారు. హెలీ రైడ్, పారా గ్లైడింగ్, స్పీడ్ బోట్, జెట్ సీ, బంగీ లాంటి క్రీడలను కూడా ఏర్పాటు చేశామన్నారు. 5వ తేదీ ఉదయం 9 గంటలకు క్రీడాకారుల ఆధ్వర్యంలో 60 అడుగుల ఎత్తులో అమరావతి అసెంబ్లీ నమూనాతో ఏర్పాటు చేసిన గేట్ వే ఆఫ్ అమరావతిని ఆవిష్కరిస్తామన్నారు. 100 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణతో వాటర్ స్పోర్ట్స్ ను ప్రారంభిస్తామన్నారు. 6వ తేదీ సాయంత్రం నుండి తెలుగు సినీ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. తెలుగు వారి రుచులు, ప్రత్యేకంగా బందరు రుచులు, ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేసే లక్ష్యంతో సుమారు 100కి పైగా ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే భారతదేశంలో ప్రత్యేకమైన రుచులతో కూడిన ఆహార పదార్థాలతో ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏడు జోన్లలో ఫుడ్ స్టాల్స్ ఉంటాయన్నారు. ఫెస్టివల్ కు వచ్చే పర్యాటకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా జిల్లా కలెక్టర్ నేతృత్వంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. జిల్లా ఎస్పీ నేతృత్వంలో పర్యాటకుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా వన్ వే ట్రాఫిక్ ను పోలీసులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మసులా బీచ్ ఫెస్ట్ కు సంబంధించి ప్రతి కార్యక్రమాన్ని కూడా లైవ్ టెలికాస్ట్ చేస్తామన్నారు. సముద్ర స్నానాలకు వెళ్లే వారికి మెరైన్ అధికారులు సహకారం అందిస్తున్నారన్నారు. పర్యాటకాన్ని అభివృద్ధి చేయడం ద్వారా మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సాధించవచ్చని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలంతా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని మంత్రి కోరారు. పర్యాటక కార్యక్రమంగా మాత్రమే కాకుండా సరికొత్త ఆవిష్కరణలకు, అవకాశాలకు కేంద్రంగా మసులా బీచ్ ఫెస్టివల్ మారబోతుందని మంత్రి రవీంద్ర అన్నారు.




# తిరువూరు నగర పంచాయతీని అభివృద్ధి దిశగా నడిపిస్తాము:ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)




**తిరువూరు, ఆకాంక్ష:** గత నాలుగేళ్లుగా నగర పంచాయతీలో అభివృద్ధి జరగకుండా వైసిపి నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించింది. తక్షణం తిరువూరు పంచాయతీ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు మొదలు పెట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. తిరువూరు నగర పంచాయతీ కార్యాలయంలో జరిగిన చైర్మన్ ఎన్నిక సోమవారం ప్రశాంతంగా ముగిసింది. తెలుగుదేశం పార్టీ బలపరిచిన 1వ వార్డు కౌన్సిలర్ కె.నిర్మల కు ఎమ్మెల్యే ఓటుతో పది మంది కౌన్సిలర్లు మద్దతు పలికారు. దీంతో కె.నిర్మల నగర పంచాయతీ ఛైర్ పర్సన్ గా ఎన్నిక కావటం జరిగింది. ఈ సందర్భంగా నగర పంచాయతీ కార్యాలయానికి విచ్చేసిన ఎంపి కేశినేని శివనాథ్ కు ఎన్డీయే కూటమి నేతలు ఘన స్వాగతం పలికారు. చైర్ పర్సన్ గా ఎన్నికైన కె.నిర్మలకు ఎంపి కేశినేని శివనాథ్ , ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నగర పంచాయతీ అభివృద్ధి కాంకిస్తూ టిడిపిలో చేరిన కౌన్సిలర్లను ఎంపి కేశినేని శివనాథ్ అభినందించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ తిరువూరు లో నగర పంచాయతీ చైర్ పర్సన్ ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. ఈ ఎన్నికకు ముఖ్య కారణం గత నాలుగేళ్లుగా నగర పంచాయతీలో కౌన్సిలర్లు ఎలాంటి అభివృద్ధి చూడకపోవటమన్నారు. వైసిపి ప్రభుత్వం తిరువూరు అభివృద్ధి పై నిర్లక్ష్య దోరణి వహించిందన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశ్యంతో కొంతమంది కౌన్సిలర్లు టిడిపిలో చేరటం జరిగిందన్నారు. వైసీపీ నాయకులు కౌన్సిలర్లను వారి కుటుంబాలకు దూరం చేసి క్యాంపు రాజకీయాలు నడిపటం జరిగిందన్నారు. తాము క్యాంపు రాజకీయాలు నడపలేదని, టిడిపి కౌన్సిలర్లు తిరువూరులోనే స్వేచ్ఛగా కుటుంబ సభ్యులతో వారి నివాసాల్లోనే వున్నారని తెలిపారు. నగర పంచాయతీ చైర్ పర్సన్ గా కె.నిర్మల ఎన్నిక కావటంతో ఇక నుంచి తిరువూరు పట్టణం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. పట్టణంలో నెలకొన్న ప్రధాన సమస్యలైన తాగునీరు , నగర పారిశుద్ధ్యం, రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరించే విధంగా ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నగర పంచాయతీ అభివృద్ధికి సహకారం అందించి అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేస్తానని తెలిపారు. తిరువూరు నగర పంచాయతీ చైర్మన్ ఎన్నికకు సహకరించిన ఎన్డీఏ కూటమి నేతలకు మీడియాకు పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 20 రోజులుగా కొంతమంది తిరువూరులో అలజడి సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందాలని ప్రయత్నం చేసి విఫలమయ్యారన్నారు. తిరువూరు నియోజకవర్గంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆ అరాచక శక్తుల్ని విజయవంతంగా నియంత్రించారని కొనియాడారు. ఎంతో ప్రశాంతంగా నగర పంచాయతీ ఎన్నిక పూర్తి చేసుకోవటం జరిగిందన్నారు. ఎంపి కేశినేని శివనాథ్ నాయకత్వంలో తిరువూరు నగర పంచాయతీకి కృషి చేస్తామన్నారు. వర్ష కాలం రానున్న నేపథ్యంలో ఎక్కడ మురుగు నీరు నిల్వ వుండకుండా, దోమలు చేరకుండా ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించే కార్యచరణ తయారు చేసి తక్షణం అమలు జరిగే విధంగా చూస్తామన్నారు. గత 20 రోజులుగా రాజకీయంగా ఎన్ని ఒడిదుడుకులు వున్నా సరే చాలా ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన పోలీస్ శాఖకు,మీడియాకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతన చైర్ పర్సన్ కె.నిర్మల మాట్లాడుతూ తనకి ఈ అవకాశం కల్పించిన ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావులకు కృతజ్ఞతలు తెలిపారు. నగర పంచాయతీ అభివృద్ధికి తన వంతు కృషి చేసి ప్రజలు,ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తల నమ్మకాన్ని వమ్ము కాకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఫ్లోర్ లీడర్ షేక్ అబ్దుల్ హుస్సేన్, కౌన్సిలర్లు నాళ్ల సురేంద్ర, జి.సత్యవతి, దుర్గరావు, పరసా సత్యనారాయణ, సుందర్ కుమార్, శేఖర్ బాబు, నీలిమ, కస్తూరి బాయి, జిల్లా తెలుగు రైతు సంఘం అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మాదల హరిచరణ్ (కిట్టు), తిరువూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోదుగు వెంకటేశ్వరరావు, స్టేట్ బిసి సెల్ నాయకులు కందిమళ్ల శేషగిరిరావు, టిడిపి సీనియర్ నాయకులు సంకురాత్రి జనార్ధన్ రావు, తాళ్లూరి రామారావు, బిజెపి నాయకులు నంబూరి శ్రీనివాసరావు, తోటభవానీ, జనసేన నాయకులు ఉయ్యూరు జయప్రకాష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కడప అశోక్ నగర్ లో దారుణ హత్య:కొడవలితో అల్లుడిని నరికి చంపిన మామ

**పులివెందుల జూన్ 2: (ఆకాంక్ష):** కడప నగరం అశోక్ నగర్ లో సోమవారం దారుణ హత్య జరిగింది. అల్లుడిని మామ కొడవలితో కిరతకంగా చంపిన సంఘటన కలకలం రేపింది. సయ్యద్ చాంద్ బాషా అనే వ్యక్తి మామ చేతిలో దారుణ హత్యకు గురయ్యాడు. గత కొంత కాలంగా సయ్యద్ చాంద్ బాషా కుటుంబం లో మనస్పర్థలు చోటుచేసుకున్నాయి. భార్య, భర్త మధ్య గొడవల నేపథ్యంలో ఈ హత్య జగినట్లు బంధువులు అనుమానిస్తున్నారు. హత్య అయిన సయ్యద్ చాంద్ బాషా కు ముగ్గురు సంతానం. సంఘటన స్థలానికి చిన్న చౌక్ సిఐ ఓబులేసు, ఎస్సై రవి కుమార్ చేరుకుని విచారిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు వారు ఈ సందర్భంగా వెల్లడించారు.



# నియోజకవర్గాల పునర్విభజనలో పొత్తు ధర్మం పాటించిన నాయకులందరికీ న్యాయం జరుగుతుంది : ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ,ఆకాంక్ష:** త్వరలో జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనలో కూటమి పొత్తు ధర్మం పాటించిన నాయకులందరికీ న్యాయం జరుగుతుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. గవర్నపేట లోని ఆంధ్రప్రదేశ్ సమగ్ర జలవనరుల నిర్వహణ మరియు శిక్షణ కేంద్రం లో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా వేగుళ్ళ లీలా కృష్ణ పదవీ బాధ్యత ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులు ఎంపి కేశినేని శివనాథ్, మండపేట ఎమ్మెల్యే వెగుళ్ల జోగేశ్వరరావు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన వేగుళ్ళ లీలా కృష్ణకు ఎంపి కేశినేని శివనాథ్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలపటంతోపాటు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి సందర్భంగా సీట్ల సర్దుబాటులో పొత్తు ధర్మం పాటించిన ముఖ్య నాయకుల్లో వేగుళ్ల లీలా కృష్ణ ఒకరని కొనియాడారు. టిడిపి ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు గెలుపులో లీలా కృష్ణ కీలక పాత్ర పోషించారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకు వెళ్లాల్సిన సమయం ఇదని.. పదవులు రాలేదని నాయకులు కార్యకర్తలు నిరాశ పడవద్దన్నారు.. అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో పలు కేసులతో పాటు అనేక దాడులు ఎదుర్కొన్న లీలా కృష్ణ భవిష్యత్తులో ఉన్నత పదవుల అలంకరించాలని ఆకాంక్షించారు. వేగుళ్ళ లీలా కృష్ణ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, భారతీయ జనతా పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను, జనసేన పార్టీ రాష్ట్ర నాయకుల అమ్మిశెట్టి వాసు, ప్రియా సౌజన్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తిరుమలరావులతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జగన్ వీధి నాటకాలను తిప్పకొట్టాలి.



**చిలకలూరిపేట, ఆకాంక్ష** ఏపీని అన్నిరంగాల్లో కటిక చీకట్లలోకి నెట్టి. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని హతమార్చిన వైసీపీ అధినేత జగన్ ప్రజా తీర్పు ను అపహాస్యం చేస్తున్నారని, వెన్నుపోటు దినం పేరుతో కొత్త డ్రామాకు తెరతీస్తున్నారని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి విమర్శించారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ప్రజలు ఓటు వేసి గెలిపించిన జూన్ 4వ తేదీ వైసీపీ అధినేత వెన్నుపోటు దినోత్సవంగా పేర్కొంటూ నిరసనలకు పిలుపు నివ్వడం తన ఉనికికి కాపాడుకోవడానికేనని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు జనరంజక పాలన అందిస్తున్న తరుణంలో ఏడాది గడవక ముందే నిరసనలకు పిలుపు నిచ్చి, ప్రజా మద్దతు లేక మమ అని పించారని గుర్తు చేశారు. తానేదో రాష్ట్రం కోసం జీవితాన్ని ధారపోసినట్లు నక్క వినయాలు ప్రదర్శిస్తే మళ్లీ ప్రజలు నమ్ముతారని అనుకోవడం జగన్ భ్రమని పేర్కొన్నారు. జనాన్ని పీడించి జనం చేతిలో చావుదెబ్బ తిన్న తరువాత కూడా జగన్లో మార్పు రాలేదని, ప్రతిపక్ష హెూదా కూడా దక్కనంతగా ప్రజలు తిరస్కరించినా తన బుద్ధి మార్చుకోవడం లేదన్నారు రాజకీయ ప్రయోజనాల కోసం కోసం చేసే వీధి నాటకాలను ప్రజలు తిప్పి కొడుతున్నారని తెలిపారు.రాష్ట్రంలో అరాచక పాలన సాగించిన వైసీపీ మూకలను రాష్ట్ర ప్రజలు తరిమివేసి ఏడాది పూర్తయి, కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై చేస్తున్న సుపరిపాలనకు ఒక వసంతం పూర్తయిందని బాలాజి చెప్పారు. ఈ శుభ తరుణాన్ని పురస్కరించుకుని పండగ చేసుకుందామని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారని తెలిపారు.జూన్ 4వ తేదీన సంక్రాంతి- దీపావళి పండుగను కలిపి చేసుకుందామని, ఉదయం వాకిళ్లను రంగవల్లులతో అలంకరించి, పీడ విరగడై ఏడాది అయిన సందర్భంగా సాయంత్రం దీపావళి మాదిరిగా దీపాలు వెలిగించి. టపాకాయలు కాల్చాలని జనసేన పార్టీ పిలుపు నిచ్చిందని వివరించారు. ప్రజాభిష్టం మేరకు సంక్షేమాభివృద్ధి పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి మద్దతుగా, వైసీపీ కూటిల రాజకీయాలకు వ్యతిరేకంగా జనసైనికులు, వీర మహిళలు ఈ పండుగ ను జరుపుకోవాలని బాలాజి కోరారు.

# ఔషధ మొక్కలపై అవగాహన కల్పిద్దాం:జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

## ప్రతి ఇంటికీ ఆరోగ్య ఫలాలు అందించడంలో సమష్టిగా కృషిచేద్దాం



**విజయవాడ, ఆకాంక్ష:** ఔషధ మొక్కల ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, మిద్దె తోటల్లో ఔషధ మొక్కలు పెంచేలా ప్రోత్సహించాలని.. ఈ బృహత్తర కార్యక్రమంలో అధికారులతో పాటు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.సోమవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లో వన్ ఎర్త్-వన్ లైఫ్ (టెర్రస్ గార్డెన్ గ్రూప్) సహకారంతో కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన ధన్వంతరి వనాన్ని కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. అక్కల కర్ర, నల్ల ఉమ్మెత్త, నేపాలం, చిత్రమూలం, తాని తదితర ఔషధ గుణాలు కలిగిన 40 రకాల ఔషధ మొక్కలు నాటే కార్యక్రమాన్ని స్వయంగా మొక్కనాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యకరంగా జీవించడానికి పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సేంద్రియ పద్ధతిలో పంటలను పండించేలా ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. జిల్లాలో ఇప్పటికే ప్రకృతి వ్యవసాయంపై పెద్దఎత్తున రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇదేవిధంగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఉపయోగపడే ఔషధ మొక్కలపైనా అవగాహన కల్పించి, ఇంట్లోనే పెంచుకునేలా ప్రోత్సహించడంలో సమష్టి కృషి అవసరమన్నారు. మిద్దె తోటల పెంపకాన్ని ఓ ఉద్యమంలా తీసుకెళ్లేందుకు వన్ ఎర్త్ - వన్ లైఫ్ చేస్తున్న కృషి అభినందనీయమని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.కార్యక్రమంలో వన్ ఎర్త్-వన్ లైఫ్ ప్రతినిధులు ఏలూరి లీలా కుమారి, మద్దిరాల కమలాకర్, విజయకుమార్ వెలగ, పాలడుగు సురేష్ తదితరులతో పాటు పీసీబీ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పి.శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎస్.శ్రీనివాస్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఫైన్ క్వాలిటీ బియ్యంతో మధ్యాహ్న భోజనం

## ప్రభుత్వానికి ధాన్యం విక్రయించిన రైతుకు కోడ్ ఇచ్చి తద్వారా ఆ బియ్యంతో వండిన అన్నం వడ్డించే పాఠశాలకు అతిధిగా ఆహ్వానిస్తాం

- జూన్ 12 నుంచి ప్రారంభిస్తాం : మంత్రి నాదెండ్ల మనోహర్
- రాష్ట్రంలో 41వేల పాఠశాలలు, నాలుగు వేల హాస్టళ్లలో ఈ కార్యక్రమం ప్రారంభం
- ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ ప్రమాణ స్వీకార సభలో మంత్రి మనోహర్ ప్రకటన
- సుపరిపాలన మొదలై ఏడాది" బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రి, ఎమ్మెల్యే


ఘంటసాల, ఆకాంక్ష: కూటమి ప్రభుత్వం జూన్ 12న రైతన్నను గౌరవించే కార్యక్రమం చేపట్టనున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. సోమవారం ఘంటసాల మండలం కొడాలిలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్ పర్సన్ తోట కనకదుర్గ ప్రమాణ స్వీకార సభ ఘనంగా జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన మంత్రి మనోహర్ మాట్లాడుతూ జూన్ 12వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా 41వేల పాఠశాలలు, నాలుగు వేల సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ఫైన్ క్వాలిటీ బియ్యంతో మధ్యాహ్న భోజనం వడ్డించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వానికి ధాన్యం విక్రయించిన ప్రతి రైతుకు ఒక కోడ్ ఇచ్చి, ఆ కోడ్ వినియోగించి ఆ రైతు పండించిన ధాన్యం వినియోగించే పాఠశాలకు రైతన్నను ఆహ్వానించి సత్కరించటం ద్వారా ప్రతి రైతును గౌరవించే మహోన్నత కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం రైతులకు రూ.1,674 కోట్లు బకాయిలు ఎగ్గొట్టి, రాష్ట్రాన్ని పది లక్షల కోట్ల అప్పుల్లో ముంచేసిందన్నారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే వైసీపీ ప్రభుత్వం రైతులకు పెట్టిన రూ.1,674 కోట్లు బకాయిలు తీర్చినట్లు తెలిపారు. తమ ప్రభుత్వం 48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు 24 గంటల్లోనే రూ.12,400 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. వాట్సాప్ ద్వారా ధాన్యం కొనుగోలు సేవలు ప్రవేశపెట్టిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ధాన్యం



కొనుగోళ్ళలో రైతులను నానా ఇబ్బంది పెట్టి తమకు అనుకూల మిల్లులకు ధాన్యం చేర్చేందుకు రైతులకు ఇతర జిల్లాల మిల్లులు కేటాయించే వారని గుర్తు చేశారు. తొమ్మిది నెలల వరకూ వైసీపీ ప్రభుత్వం రైతులకు ధాన్యం సొమ్ము ఇవ్వకుండా వేధించిందన్నారు. తాము 24 గంటల్లో ధాన్యం సొమ్ము చెల్లించామన్నారు. రైతులు యాంత్రీకరణ సబ్సిడీలు, డ్రోన్ సబ్సిడీలు వినియోగించుకుని సాగు వ్యయం తగ్గించి దిగుబడులు పెంచుకోవాలని మంత్రి మనోహర్ పిలుపునిచ్చారు.గత ప్రభుత్వం అమలు చేసిన రేషన్ విధానం ద్వారా ప్రభుత్వానికి రూ.1650 కోట్లు నష్టం కలిగిందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 29,760 రేషన్ దుకాణాలు పునఃప్రారంభించి లబ్ధిదారులకు అనువైన విధానం అమలులోకి తెచ్చిందన్నారు. వైసీపీ ప్రభుత్వం వృధాగా వదిలేసిన గిడ్డంగులు వినియోగంలోకి తెస్తామన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి పథకం నిధులతో డొంక రోడ్లు అభివృద్ధి చేస్తామన్నారు.రాష్ట్ర అభివృద్ధికి 75 ఏళ్ల వయసులో చంద్రబాబు, తమ అధినేత పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వ సహకారంతో విస్తృత కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లటం కూటమి నాయకుల సమిష్టి బాధ్యత అన్నారు. జూన్ 4వ తేదీ నాటికి వైసీపీ దుష్ట పాలన పీడ విరగడై ఏడాది కావస్తున్న సందర్భంగా ప్రజల తీర్పును గౌరవిస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జూన్ 4వ తేదీ ఇళ్ల వద్ద మహిళలు సంక్షేమ పథకాల ముగ్గులు వేయాలని, సాయంత్రం యువత టపాసులు కాల్చి సంబరాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాటిస్తున్న కూటమి ధర్మాన్ని పాటిస్తూ అధినేతల ఆలోచనలకు అనుగుణంగా కూటమి 15-20 ఏళ్ల పాటు కొనసాగితే రాష్ట్రానికి అద్భుతమైన భవిష్యత్ ఉంటుందన్నారు.అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మార్కెట్ యార్డ్ నిధులు దారి మళ్ళించి డొంక రోడ్ల అభివృద్ధి విస్మరించిందన్నారు. మార్కెట్ యార్డ్ గిడ్డంగులు ఖాళీగా వదిలేసి రైతులకు అన్యాయం చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం అకాల వర్షాల సమయంలో రైతులను నిర్లక్ష్యం చేస్తే, కూటమి ప్రభుత్వంలో తాను ఫోన్ చేసిన వెంటనే రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ నియోజకవర్గంలో పర్యటించి ధాన్యం మొత్తం కొనుగోలు చేయించారన్నారు. గత ప్రభుత్వంలో ఏ సమస్యపై పోరాటం చేపట్టినా హౌస్ అరెస్టులతో అడ్డుకున్నారని, సామాన్యులకు సైతం స్వేచ్ఛ లేకుండా చేశారన్నారు. వైసీపీ దుష్ట పరిపాలనకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసి ఏడాది అవుతున్న సందర్భంగా ప్రజలకు ధన్యవాదములు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంపై మొదటి నుంచి నిర్భయంగా పోరాడి ప్రజల్లో పిరికితనం పోగొట్టిన ఘనత పవన్ కళ్యాణ్ కే దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతి నిర్మాణానికి, గుల్లలమోద క్షిపణి పరీక్ష కేంద్రం నిర్మాణానికి ప్రధాని మోడీ శంకుస్థాపన చేయటం ద్వారా సగర్వంగా చెప్పుకునే స్థాయిలో అభివృద్ధి జరుగుతోందన్నారు.ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణా అడ్డుకున్న ఘనత నాదెండ్ల మనోహర్ కే దక్కిందన్నారు. నామినేటెడ్ పదవుల కేటాయింపు సజావుగా సాగుతోందన్నారు. కూటమి ఐక్యత ఇలాగే కొనసాగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏఎంసీ నూతన చైర్మన్ తోట కనకదుర్గ, వైస్ చైర్మన్ అత్తలూరి గోపీచంద్, ఏఎంసీ డైరెక్టర్లు నాదెళ్ల వెంకట నరసయ్య, సూదాని నందగోపాల్, కోన రాజశేఖర్, అంకాని మహేంద్ర, చుండూరు రామ కోటేశ్వరరావు, గుత్తి ధనలక్ష్మి, జంజనం కోటేశ్వరమ్మ, కొక్కిలిగడ్డ సరళ కుమారి, కోలపల్లి శ్రీవర్ష, కొమరగిరి నాగిని, కుక్కల కృష్ణకుమారి, ఎం.ప్రసాద్, షేక్ ఇబ్రహీంలతో మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కిషోర్, ఏఎంసీ కార్యదర్శి బందారు హేమ సుందరరావు ప్రమాణ స్వీకారం చేయించారు.కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, ఏపీ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, తూర్పు కృష్ణా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ చిరువోలు బుచ్చిరాజు, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, దివి, మొవ్వ, గన్నవరం ఏఎంసీ చైర్మన్లు కొల్లూరి వెంకటేశ్వరరావు, దోనేపూడి శివరామయ్య, గరికపాటి శివశంకర్, కైకలూరు నియోజకవర్గ పీఓసీ, సెంట్రల్ ఆంధ్రా జోన్ కో-కన్వీనర్ నల్లగోపుల వెంకట చలపతిరావు, ఎంపీపీ కోట విజయ రాధిక, టీడీపీ, జనసేన, బీజేపీ మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, వేలాదిగా కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం

## పాల్గొన్న మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ శ్రేణులు..



శేరిలింగంపల్లి,ఆకాంక్ష : గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించిన స్వామి వారి వార్షిక కల్యాణ మహోత్సవంలో మియాపూర్ డివిజన్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకులు పాల్గొన్నారు. ఈ మహోత్సవాన్ని ఆలయ ధర్మకర్తలు మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాదాపూర్%-%హఫీజ్‌పేట్ కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్ పూజిత జగదీశ్వర్ గౌడ్ ల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. సతీ సమేత మల్లన్న స్వామి ఆలయ సన్నిధిలో నాయకులకు, మహిళా నాయకురాళ్ళకి శాలువాలతో సత్కరించారు జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమానికి మియాపూర్ డివిజన్‌కి చెందిన పలువురు నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సతీ సమేత మల్లన్న స్వామి వారి ఆశీర్వాదాలను పొందారు. ఈ కార్యక్రమం లో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ తాంద్ర రామచందర్ గౌడ్,మన్నే విజయ్ ముదిరాజ్, శశి, వెంకటేశ్ ముదిరాజ్, స్టాలిన్ నగర్ కి చెందిన మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ లు కె. ప్రభాకర్ గౌడ్, ఎ. శంకర్ గౌడ్, మరియు మహిళా నాయకురాలు కవిత లు పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదాలకుఇంటిపట్టలు ఇవ్వాలి



ఆకాంక్ష : పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి కదిరప్ప, తనకల్లు మండలకన్వీనర్ రెడ్డెఎ తనకల్లు, అమరావతి:పట్టణాల్లో రెండు గ్రామాల్లో మూడు సెంట్లు నివేశ స్థలాలు ఇవ్వాలి. వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి కదిరప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం వచ్చి సంవత్సరమైనా చెప్పిన వాగ్దానాలు నెరవేర్చకపోవడం దారుణం, వెంటనే చెప్పిన వాగ్దానాలు అమలుపరచాలి సిపిఐ మండల కార్యదర్శి రెడ్డప్ప ఆధ్వర్యంలోతనకల్లు ఎమ్మార్వో ఆఫీస్ ముందర ధర్నా చేయడం జరిగింది మండలంప్రాంతంలో కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ఇంకా చిన్న చిన్న పనులు టమోటా మండిలో పనిచేస్తూ బొంతలపల్లి గ్రామం సర్వేనెంబర్ 183ఎ గుడిసెలువేసుకొని జీవనం సాగిస్తున్నారు గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు నివేశస్థలాలకు పట్టాలు మంజూరు చేయాలని నిరుపేదలు సాలీ చాలని సంపాదనతో సొంత ఇంటి లేక అద్దె భవనాలలో ఉంటూ జీవనం సాగిస్తున్నారు, వారికి రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన విధంగానే పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు, ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టిస్తామని చెప్పి వాగ్దానం చెప్పడం జరిగినది. ఆ వాగ్దానాన్ని ప్రభుత్వం నిలుపుకోవాలని , పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు, రెండు సెంట్లు ఇంటి స్థలం కేటాయించి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలి, అలాగే కూటమి ప్రభుత్వం చెప్పిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేయడం జరిగింది కార్యక్రమంలో జిల్లా రైతుల సంఘం చౌడప్ప రవీంద్ర నాయక్ గిరిజన సమైక్య నాయకులు టెక్నాల గిరిజన సమైక్య నాయకులు రెడ్డప్ప శంకర్ మురళి బాలు శ్రీనివాసులు సోము శివమ్మ సుగుణమ్మ గౌరమ్మ సాలెమ్మ పతదితరులు పాల్గొన్నారు.

# జగన్ పరామర్శించబోతోంది వైసీపీ కార్యకర్తలనా నేరస్తులనా:ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాజీమంత్రి, ఎమ్మెల్సీ

చిలకలూరిపేట, ఆకాంక్ష: జగన్ తెనాలి పర్యటనకు వచ్చేముందు తన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని, ఆయన తన పార్టీ కార్యకర్తల పరామర్శకు వస్తున్నాడా..లేక నేరస్తులతో ములాఖత్ అవ్వడానికి వస్తున్నాడో చెప్పాలని మాజీమంత్రి, ఎమ్మెల్సీ ఆలపాటి డిమాండ్ చేశారు. గతంలో ఓదార్పు యాత్రలో కూడా రైతుల పరామర్శ పేరుతో జగన్ రాజకీయాలే చేశాడన్నారు. అధికారంలోఉన్నా.. లేకపోయినా జగన్ ఎప్పుడూ కుల, మత, ప్రాంతీయ విద్వేషాలనే నమ్ముకున్నాడని ఆలపాటి స్పష్టంచేశారు. పోలీసులపై దాడిచేసిన గంజాయి మూకల్ని శిక్షించిన ఖాకీల చర్యల్ని ప్రజలు హర్షించి.. సమర్థిస్తే, జగన్ మాత్రం పోలీసువారిని తప్పుపట్టడం సిగ్గుచేటన్నారు. కల్తీమద్యం .. గంజాయి .. డ్రగ్స్ అమ్మేవారికి మద్ధతిస్తున్న జగన్ వైఖరి చూస్తుంటే, మరలా ఆయన తన పాతనేరస్వభావాన్ని బయటపెట్టే ప్రయత్నం చేస్తున్నాడేమో అన్న సందేహం ప్రజలకు కలుగుతోందన్నారు. జగన్ తన జీవితమంతా చెడును ప్రోత్సహిస్తూ, నేరగాళ్లను సమర్థించడమే పనిగా పెట్టుకున్నాడని ఆలపాటి స్పష్టం చేశారు.



ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అధికారదుర్వినియోగానికి పాల్పడి, రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ 50ఏళ్లు వెనక్కువెళ్లిందన్నారు. అంత దుర్మార్గానికి, దుశ్చర్యకు పాల్పడిన జగన్ ఏ ముఖం పెట్టుకొని, ఎవరికి వత్తాసు పలకడానికి తెనాలి వస్తున్నాడో చెప్పాలని ఆలపాటి డిమాండ్ చేశారు. జగన్ పరామర్శకు అర్హులైన జాన్ విక్టర్ రమేశ్ కరిముల్లాలు పదులకొద్దీ కేసుల్లో ముద్దాయిలుగా ఉన్నారు పలుకేసుల్లో ముద్దాయిలు తనకు ఆప్తులు ఎలా అయ్యారో వారిని పరామర్శించడంలోని తన ఆంతర్యం ఏమిటో జగన్ ప్రజలకు చెప్పాలని రాజేంద్రప్రసాద్ వైసీపీ అధినేత జగన్ ను నిలదీశారు. జగన్ పరామర్శించబోతున్న జాన్ విక్టర్ పై 2017 నుంచి వివిధనేరాల్లో ముద్దాయిగా ఉండి, పదులకొద్దీ కేసులు నమోదైన మాట వాస్తవం కాదా అని ఆలపాటి ప్రశ్నించారు. అక్రమ మద్యం, దొంగతనం, ఫోర్జరీ, దాడులు, హత్యాయత్నం కేసుల్లో ప్రధాన ముద్దాయిగా ఉన్న వ్యక్తి, తనకు ఆప్తుడు ఎలా అయ్యాడో జగన్మోహన్ రెడ్డే సమాధానం చెప్పాలని ఆలపాటి డిమాండ్ చేశారు. అలానే దోమా రమేశ్ అనే మరో నిందితుడిపై కిడ్నాప్, హత్యాయత్నం, దొంగతనం కేసుల్లో ముద్దాయని, కరిముల్లా అనే వ్యక్తి పోలీస్ స్టేషన్ పై దాడిచేసిన కేసులో ముద్దాయని ఆలపాటి తెలిపారు. గతంలో డాక్టర్ సుధాకర్ ని, డ్రైవర్ సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని గానీ, పల్నాడులో హత్యగావింపబడిన విక్రమ్ కుటుంబాన్ని, జడ్జీ రామకృష్ణను, వైద్యురాలు రాణిని పరామర్శించని జగన్, ఇప్పుడు మాత్రం పరామర్శల పేరుతో నేరస్తులకు కొమ్ముకాయడం ఆయన నేర, హత్యా రాజకీయాలకు నిదర్శనం కాదా అని ఆలపాటి ప్రశ్నించారు. తన ఇంటికి కూతవేటు దూరంలో దళితయువతిపై అత్యాచారం జరిగితే ముఖ్యమంత్రిగా స్పందించని జగన్ ఇప్పుడు మాత్రం దళితులపై కపటప్రేమ నటిస్తూ పరామర్శలపేరుతో వారిని రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే ప్రయత్నాలు చేస్తున్నాడని ఆలపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్ మోహన్, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, మురకొండ మల్లిబాబు, ముల్లా కరిముల్లా, అజర్, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, బేరింగ్ మౌలాలి, పిల్లి కోటి తదితరులున్నారు.

# ప్రతి అర్జీని ఆడిట్ చేయాలి:డిఆర్ఓ కె చంద్రశేఖర రావు

మచిలీపట్నం, ఆకాంక్ష: అర్జీదారుల్లో ప్రతికూల స్పందన రాకుండా వారితో మర్యాదపూర్వకంగా మెలగాలని, పరిష్కరించిన అర్జీలను సజావుగా ఆడిట్ చేయాలని డిఆర్ఓ కె చంద్రశేఖర రావు అధికారులకు సూచించారు.సోమవారం డిఆర్ఓ నగరంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో కె ఆర్ ఆర్ సి ఎస్డిసి శ్రీదేవి, ఆర్డిఓ కే స్వాతి, సర్వ శిక్ష ఏపీసి కుమిదినీతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం నిర్వహించి ప్రజల నుండి 151 అర్జీలు స్వీకరించారు.అంతకు మునుపు డిఆర్ఓ అధికారుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ పరిష్కరించిన 170 అర్జీలు మరలా వచ్చాయన్నారు. వాటిని సరిగా పట్టించుకోవడంలేదన్నారు. ఇదివరకు పరిష్కరించిన అర్జీలను జిల్లా ఉన్నత అధికారులు ఆడిట్ చేయడం లేదని ఇకనైనా వెంటనే స్పందించి ప్రతి అర్జీని ఆడిట్ చేయాలన్నారు.జిల్లాలో మొత్తం 23,456 అర్జీలు రాగా ఇప్పటివరకు 21,693 అర్జీలు పరిష్కరించడం జరిగిందని మిగిలిన 1763 అర్జీలను కూడా సత్వరమే పరిష్కరించాలన్నారు. అర్జీదారులతో క్షేత్రస్థాయి సిబ్బంది మాట్లాడేటప్పుడు సంభాషణ శైలి సరిగా ఉండడం లేదని, ఇకనైనా మర్యాద పూర్వకంగా మాట్లాడేలా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గడువు దాటిన అర్జీలు 17 ఉన్నాయని వాటిని సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కరిం చాలన్నారు. ఐ గాట్ కర్మయోగి ఆన్లైన్లో 12 కోర్సులలో శిక్షణా తరగతులు ఉద్యోగులందరూ పూర్తి చేయాలన్నారు. ఖజానా శాఖ పంచాయతీరాజ్ పౌరసరఫరాలు ప్రజారోగ్య శాఖల సిబ్బంది శిక్షణ తరగతులు బాగా పాల్గొన్నారని అభినందించారు. మిగిలిన శాఖ అధికారులు కూడా ఆ శిక్షణ తరగతులను వెంటనే పూర్తి



చేయాలన్నారు.ఈనెల 6 వ తేదీన నాట్య క్షేత్రమైన కూచిపూడి లోనీ శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య కళాక్షేత్రంలో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లను ముమ్మరం చేయాలన్నారు. దార్శనిక కార్యాచరణ ప్రణాళిక, జనాభా యాజమాన్య ప్రణాళిక సంబంధించి గ్రామ మండల నియోజకవర్గాల జిల్లా స్థాయిలో గ్రామసభలు నిర్వహించి ప్రజల అభిప్రాయాలను తీసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 5వ తేదీలోగా బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ట, ఆర్డబ్ల్యూఎస్ అధికారి నటరాజు, ఆర్ అండ్ బి అధికారి లోకేష్, గృహ నిర్మాణ అధికారి వెంకటరావు, ఉద్యాన అధికారి జ్యోతి తదితర అధికారులు పాల్గొన్నారు.

# మసులా బీచ్ ఫెస్టివల్ ను విజయవంతంగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్




**మచిలీపట్నం, ఆకాంక్ష:** అధికారులకు కేటాయించిన విధులను బాధ్యతతో నెరవేర్చి, మసుల బీచ్ ఫెస్టివల్ ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఆయన కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి మసుల బీచ్ ఫెస్టివల్ నిర్వహణపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ నెల 5 నుండి 8 తేదీ వరకు 4 రోజులపాటు మంగినపూడి బీచ్ లో మసులా ఫెస్ట్ 2025 నిర్వహిస్తున్నామని, ఈవెంట్ల వారీగా జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలు అప్పజెప్పామని, సమన్వయం చేసుకుంటూ బీచ్ ఫెస్టివల్ ను విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం అంతటికి మెప్మా పీడీ సాయిబాబు నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, ఎవరికి ఏది అవసరమైనా ఆయనను సంప్రదించి అవసరమైన సేవలను పొందాలన్నారు. వెన్యూకు ఇన్చార్జిగా డ్వామా పీడీ వ్యవహరిస్తారని, జరుగుతున్న ఈవెంట్లకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా పర్యవేక్షించాలన్నారు. అదేవిధంగా జిల్లా పరిషత్ సీఈవో వేదికకు ఇన్చార్జిగా వ్యవహరిస్తూ, కార్యక్రమానికి వచ్చే సినీ, రాజకీయ, ఇతర ప్రముఖుల మర్యాదలకు ఎటువంటి లోటుపాట్లు రాకుండా చూడాల్సి ఉంటుందన్నారు పారిశుద్ధ్య నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అందుకు జిల్లా పంచాయతీ అధికారి, నగర మున్సిపల్ కమిషనర్ ఇరువురు సమన్వయం చేసుకోవాలన్నారు. అవసరం మేరకు జిల్లాలోని ఇతర మున్సిపాలిటీల నుంచి అదనపు సిబ్బందిని రప్పించాలని సూచించారు. ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండేలా చూడాలని, ప్రాంగణంలో ఎక్కువ మొత్తంలో చెత్త బుట్టలను ఏర్పాటు చేయాలన్నారు. బీచ్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గజ ఈతగాళ్లు, బోట్లు, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను ఏర్పాటు చేయాలని, లైఫ్ జాకెట్లు, ఇతర రక్షణ పరికరాలను సిద్ధంగా ఉంచాలన్నారు. ఆహారపు స్టాల్స్ పెట్టేవాళ్ళు తప్పనిసరిగా అగ్ని ప్రమాద నివారణ ఏర్పాట్లు చేయాలని, విధిగా వారు అగ్నిమాపక గ్యాస్ సిలిండర్లు ఉంచుకోవాలని, అదేవిధంగా అధికారులు అగ్నిమాపక యంత్రాలు సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రతి స్టాల్ వద్ద తాగునీటి నాణ్యతను పరీక్షించి అవసరమగు చర్యలను చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు.జరిగే ప్రతి ఈవెంట్ వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అవసరమయ్యే ఔషధాలు, అంబులెన్స్ వాహనాలు, వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, ఫిజియోథెరపిస్టుని అందుబాటులో ఉంచాలన్నారు. అవసరమైనప్పుడు అగ్నిమాపక, వైద్య సిబ్బంది తక్షణం స్పందించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టవలసి ఉంటుందన్నారు. అత్యంత ప్రముఖులకు స్నాక్స్, తాగునీరు, ఆహారం అందించే బాధ్యతను పౌర సరఫరాల అధికారులకు అప్పచెప్పుతూ వారికి ఎలాంటి అసౌకర్యం, లోటుపాట్లు రాకుండా చూడాలన్నారు. అదేవిధంగా క్రీడాకారులకు భోజనం, వసతి ఏర్పాట్లు పౌరసరఫరాల సంస్థ అధికారులు, పిడి డి ఆర్ డి ఏ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి మీడియా సమన్వయకర్తగా వ్యవహరిస్తూ, మీడియా వారికి పాసులు జారీ, ప్రెస్ కవరేజ్, ఇతరసేవలు అందించాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని, సీసీ కెమెరాల ఏర్పాటు, పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. మచిలీపట్నం నగరం నుంచి మంగినపూడి బీచ్ వరకు ఉచిత బస్సులను నడిపే విషయంలో, బస్సులు బయలుదేరే స్థలాల వివరాలను తెలియజేసే సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా క్రీడాకారులను బస చేస్తున్న ప్రాంతం నుంచి బీచ్ కు రాకపోకల రవాణా సౌకర్యాలను రవాణా శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు.బీచ్ వద్ద విఐపి లకు గ్రీన్ రూమ్ ల ఏర్పాటును తాసిల్దారులు, అదేవిధంగా కంట్రోల్ రూమ్ ను బందరు ఆర్డీవో పర్యవేక్షించాలన్నారు. అన్ని ఈవెంట్ల ఇన్చార్జి అధికారులు సమన్వయం చేసుకుంటూ మసుల బీచ్ ఫెస్టివల్ ను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, బందరు ఆర్డీవో కే స్వాతి, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విఎంసి లో పదవి విరమించిన సిబ్బందికి ఘన సన్మానం

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం



**విజయవాడ, ఆకాంక్ష:** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, మే 31, 2025న పదవీ విరమణ పొందిన విఎంసి సిబ్బందిని ప్రధాన కార్యాలయంలో గల తన ఛాంబర్లో సన్మానించి, వారిని అభినందించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, సుదీర్ఘకాలం పాటు విజయవాడ నగరపాలక సంస్థలో వివిధ పదవుల్లో నిబద్ధతతో సేవలందించిన గంటా మేరీ ప్రశాంతి (సూపరింటెండెంట్ %-% ఎస్టేట్ విభాగం), రెబగొండ్ల ఓబెశ్వరరావు (సానిటరీ సూపర్వైజర్ %-% ప్రజారోగ్యం విభాగం), %ూమ్రా=% శర్మ (జే టి ఓ %-% ఇంజనీరింగ్ విభాగం), %+%. ధనలక్ష్మి (ఆఫీస్ సబార్డినేట్ %-% అకౌంట్స్ విభాగం), %జీ. ఎ%. శ్రీనివాస్ (ఎస్టేట్ విభాగం) ల సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. ఈ అధికారులు తమ బాధ్యతల్లో పూర్తి నిబద్ధత, సమర్పణతో వ్యవహరించి, సంస్థ అభివృద్ధికి అంకితభావంతో పనిచేశారని ఆయన ప్రశంసించారు.కమిషనర్ ధ్యానచంద్ర రిటైర్ అయిన సిబ్బంది బెనిఫిట్స్ విషయాన్ని ప్రస్తావిస్తూ, సంబంధిత విభాగాలలోని ఉద్యోగులు తమ సహకారం అందించాలని, రిటైర్మెంట్కు సంబంధించిన ప్రయోజనాల పరంగా ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని సూచించారు. ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది ఎల్లప్పుడూ సహాయంగా ఉండి, రిటైర్ అయిన ఉద్యోగులపై కృతజ్ఞతా భావంతో వ్యవహరించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణమూర్తి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# గోవిందరాజ స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**తిరుపతి, జూన్ 2 (ఆకాంక్ష):** తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయం మిథున లగ్నంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవిందనామస్మరణ నడుమ గరుడ చిత్రంతో కూడిన ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. అనంతరం శ్రీవారి ఆస్థానం ఘనంగా జరిగింది. అంతకు ముందు శ్రీగోవిందరాజ స్వామివారు, ధ్వజపటం, చక్రత్తాళ్వార్, పరివార దేవతలు బంగారు తిరుచ్చిపై నాలుగు మాడ వీధుల్లో విహరించారు. ఈ ఊరేగింపు ద్వారా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ఒకమారు ముందుగా పర్యవేక్షిస్తారని ప్రతీతి. అనంతరం అర్చకులు విష్వక్సేన ఆరాధన, వాస్తుహోమం, గరుడ లింగహోమం, గరుడ ప్రతిష్ఠ, రక్షా బంధనం చేపట్టారు. మిథున లగ్నంలో శ్రీ గోవిందరాజస్వామి వారి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. ఎన్ని దానాలు చేసినా ధ్వజారోహణకార్యంలో గరుడారోహణం చేసిన పుణ్యంతో సాటిరాదని పురాణాలు చెబుతున్నాయి. 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం దీని లక్ష్యం. సమాజశ్రేయస్సుకు, వంశాభివృద్ధికి ధ్వజారోహణం దోహదపడుతుంది.

## బ్రహ్మోత్సవాలకు టీటీడీ ఏర్పాట్లు:

శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలకు టీటీడీ అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేపట్టింది. మూలవిరాట్ తోపాటు వాహనసేవలను భక్తులు సంతృప్తిగా దర్శించుకునేందుకు వీలుగా విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టారు. ప్రధానంగా 06న గరుడ వాహనం, 09న రథోత్సవం,10న చక్రస్నానం జరుగనున్నాయి. వాహనసేవల సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులతో సమన్వయం చేసుకునేలా చర్యలు చేపట్టారు. వాహనసేవలను భక్తులు తిలకించేందుకు వీలుగా రైల్వేస్టేషన్, విష్ణునివాసం, గోవిందరాజస్వామి పుష్కరిణి ప్రాంతాల్లో డిజిటల్ స్క్రీన్లు(ఎల్ఇడి)లు ఏర్పాటు చేశారు. ఆలయం, పరిసర ప్రాంతాలను విద్యుద్దీపాలు, పుష్పాలతో సుందరంగా అలంకరించారు. క్యూలైన్ల క్రమబద్ధీకరణ కోసం తగినంత మంది శ్రీవారి సేవకులను కేటాయించారు. భక్తులకు అన్నప్రసాదాలు, వాహన సేవల్లో మజ్జిగ, తాగునీరు పంపిణీకి ఏర్పాట్లు చేశారు. హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో వాహనసేవల ముందు ఆకట్టుకునేలా నిపుణులైన కళాకారులతో భజనలు, కోలాటాలు, ఇతర సాంస్క తిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఉత్సవాల్లో మొదటిరోజు కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 10 నుండి 11 గంటల వరకు కల్యాణమండపంలో స్నపనతిరుమంజనం వేడుకగా జరిగింది. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పలు రకాల పండ్లరసాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు విశేషంగా అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీ చిన్న జీయర్ స్వామి, డెప్యూటీ ఈవో వి.ఆర్.శాంతి , ఏఈవో కె.మునికృష్ణారెడ్డి , శ్రీవారి సేవకులు ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ఎకోటౌన్ మోడల్‌తో ప్రేరణ పొందాం

తీసుకెళ్తున్నాం. కితాక్యూషు నగర అభివృద్ధి తెలంగాణ రైజింగ్‌కు సరిపోయేలా ఉంది. తెలంగాణ–కితాక్యూషు సహకార ఒప్పందం జరగడం సంతోషంగా ఉంది. ప్రస్తుతం మూసీ నది అభివృద్ధి, పునరుజ్జీవన ప్రాజెక్టుపై మా దృష్టి ఉంది. రాష్ట్ర యువతకు నైపుణ్య కల్పించడం మా ప్రాధాన్యత. హైదరాబాద్–కితాక్యూషు మధ్య విమాన కనెక్టివిటీ–కి ప్రయత్నిస్తున్నాం అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జపాన్ కిటాక్యూషు నగర ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర భవిష్యత్తు కోసం కొత్త అంతర్జాతీయ భాగస్వామ్యాలు ఎలా నిర్మించబడుతున్నాయో వివరించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు, రాష్ట్ర పురోగతిని వేగవంతం చేయడం కోసం, కొత్త ప్రపంచ భాగస్వామ్యాలను ఏర్పాటు– చేయడమే మా లక్ష్యం అని సీఎం పేర్కొన్నారు. ఎప్రిల్‌లో జపాన్‌ను సందర్శించిన సమయంలో, కిటాక్యూషు నగర అభివృద్ధిని దగ్గర నుంచి పరిశీలించినట్లు– ఆయన తెలిపారు. ఎకో–టౌన్ మోడల్ నాకు గట్టిగా ప్రేరణనిచ్చింది. ఆ ప్రేరణతో హైదరాబాద్‌లో కూడా అలాంటి మోడల్‌ను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందడుగు వేస్తున్నాం అన్నారు. ఈ దిశగా ఇప్పటికే అనేక జపనీస్ కంపెనీలతో అవగాహన ఒప్పందాలపై తెలంగాణ ప్రభుత్వం సంతకాలు చేసింది. ఈ ఒప్పందాలు సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ, సున్నా ఉద్గారాల లక్ష్యం, పట్టణ ఆవిష్కరణలలో భాగస్వామ్యానికి పునాది కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కిటాక్యూషు–తెలంగాణ సహకార ఒప్పందంపై ఈ రోజు సంతకం చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. రాష్ట్రం ప్రస్తుతం మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై కేంద్రీకృత దృష్టితో పనిచేస్తోందని చెప్పారు. అలాగే,



తెలంగాణ యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. మా విద్యార్థులు జపనీస్ భాష నేర్చుకోవాలనే ఆసక్తి చూపుతున్నారు. జపాన్‌లో అవకాశాలను అన్వేషించాలనుకుంటున్నారు. మీ సహకారంతో వారికి జపనీస్ నేర్పించే అవకాశాలపై పని చేస్తాం అన్నారు. ఇక హైదరాబాద్, కిటాక్యూషు మధ్య ప్రత్యక్ష విమాన కనెక్టివిటీ– ఏర్పాటుకు కూడా ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం వెల్లడించారు. మీ నగరం చూపిన నాయకత్వం అభినందనీయం. కిటాక్యూషు అభివృద్ధి నమూనా, తెలంగాణ రైజింగ్‌కు సరిపోయేలా ఉంది. మన స్నేహం సుదీర్ఘంగా, అద్భుతంగా ఉండాలని కోరుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ గ్రీవెన్స్ డే లో భాగంగా డి టీ మల్లికార్జున కి వినతి పత్రం సమర్పించిన మండల కన్వీనర్ తోపు పారేష్



**తనకల్లు, ఆకాంక్ష** తనకల్లు మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరియు యు పి స్కూల్స్ చాలానే ఉన్నాయి. ప్రవేట్ పాఠశాల యాజమాన్యం ప్రతిరోజు పిల్లల దగ్గరికి తిరుగుతూ నా ప్రైవేట్ పాఠశాలలో చేర్పించండి అని ప్రతిరోజు గ్రామాల్లో తిరుగుతున్నారు. ఈ మండలంలో ఇద్దరు ఎంఈఓ లు ఉన్నత పాఠశాల హెచ్ఎంలు. ఇంతవరకు మా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి అని చెప్పిన దాఖలాలు లేవు. లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటూ ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ కుటుంబాల పిల్లలను. ఇటు ప్రైవేట్ పాఠశాలలో చదివించలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సిబ్బంది పిల్లలకు సక్రమంగా విద్యను అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ డిమాండ్ చేస్తున్నాము. ప్రవేట్ పాఠశాలలో పెద్ద పెద్ద హోర్డింగ్ లు పెట్టి మా పాఠశాలలో చేర్పించండి మంచి ఉత్తీర్ణత సాధిస్తామని గ్రామాల్లో ఉన్న పిల్లల తల్లిదండ్రులకు ప్రతిరోజు చెప్పడం వల్ల. ప్రభుత్వ హాస్యం నీరు గారి పోతున్నది. దీనిపైన ఎంఈఓ లు చర్యలు తీసుకొని పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాల్సిందిగా కోరుచున్నాము. అని మండల కన్వీన తోపు ఫారెస్ అన్నారు

# అమారుడైన జనసేన కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం...



**తనకల్లు,ఆకాంక్ష:** కదిరినియోజకవర్గం తనకల్లు మండలం పరిధిలోని సింగిరివాండ్లపల్లి కి చెందిన సి. నరేష్ ప్రమాద వశతూ 7 నెలల క్రితం మరణించడం జరిగింది. జనసేన పార్టీ క్రియశీల సభ్యత్వం చేసుకోవడం వలన సోమవారం మంగళగిరి లో ఆర్ ఆర్ ఆర్ కన్వెర్షన్ హాల్ లో 5 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు చేతుల మీదుగా నరేష్ భార్య నివేదిత కి సోమవారం ఇవ్వడం జరిగింది. మండల జనసేన కన్వీనర్ మాట్లాడుతూ:–మండలంలో అత్యధికంగా జనసేన పార్టీకి ప్రజలు పట్టారని, అది బాలసంద్రం పంచాయితీ ఎంపీటీసీ గెలవడం శుభ పరిణామం అని ఈరోజు మాలో సభ్యుడు సింగిరివాండ్ల పల్లిలో మరణించడం చాలా కలిసివేసిందని, వారికీ 5లక్షల రూపాయలు ఇవ్వడం అది మా నేత నాగబాబుచేత ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్బంగా తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు టి సి .వరుణ్ కదిరి ఇంచార్జ్ బైరవప్రసాద్ తనకల్లు మండల కన్వీనర్ కె. వి. రమణ,ఉపాధ్యక్షులు శ్రీనివాసులు,తలుపుల మండల కన్వీనర్ జయవర్ధన్, సీనియర్ నాయకులు అంజి బాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందే ప్రతి సమస్య ముఖ్యమైనది

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం




**విజయవాడ, ఆకాంక్ష:** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఈ సోమవారం ప్రధాన కార్యాలయం తో పాటు మూడు జోనల్ కార్యాలయాల్లో నిర్వహించారు. చిట్టి నగర్ లో గల సర్కిల్ వన్ కార్యాలయంలో ఉంటూ, వీడియో కాన్ఫరెన్స్ లో ప్రధమ కార్యాలయం జోనల్ 2, 3 కార్యాలయంలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను పరిరక్షించారు.గతవారం జరిగిన ప్రజాప్రతిల పరిష్కార వేదిక నివేదికలో అధికారులు పరిష్కరించిన దరఖాస్తులు వీక్షించారు. ప్రతి సమస్యకి సరైన పరిష్కారం అందించాలని, ప్రజలకు సంతృప్తికరమైన, శాశ్వతమైన పరిష్కారం అందించేటట్టుగా ప్రతి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తుదారుల సమస్యను కచ్చితంగా పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. ప్రజల సౌకర్యార్థం వారి సమస్యలను తెలియపరిచే పురం ఇతర యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను కూడా కచ్చితంగా పరిష్కరించాలని, ఇప్పటివరకు పురమిత్రలో నమోదైన సమస్యలను పరిశీలించి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజలు తీసుకువచ్చిన ఫిర్యాదులను, శాఖధిపతులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుదారులకు తమ స్వయంగా వచ్చి పరిశీలించి శాశ్వతమైన పరిష్కారాన్ని తీసుకొచ్చే విధంగా చూస్తామని తెలియపరిచారు. ఈ సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 11 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 3, ఇంజనీరింగ్ 3 , రెవెన్యూ సంబంధించినవి 2, వైద్య %ఆ% ఆరోగ్యం 2, మొత్తం కలిపి 11 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు.సర్కిల్ 1 కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో డిప్యూటీ సిటీ ప్లానర్ సుభాష్ చంద్రబోస్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేఖ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సానిటరీ సూపర్వైజర్ శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

